# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 303 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.22.02.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి



## హైడ్రాను రద్దు చేస్తాం హైకోర్టు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

టీజీ చట్టప్రకారం కూల్చివేతలు చేపట్టాలని ఎన్నిసార్లు చెప్పినా ఉల్లంఘిస్తున్నారని హైడ్రాపై హైకోర్టు సీరియస్ అయ్యింది. జీవో నం.99కు విరుద్ధంగా వెళ్తే దానిని రద్దు చేసి హైడ్రాను మూసివేస్తామని హెచ్చరించింది. సంగారెడ్డి పటాన్చెరులో అక్రమంగా షెడ్ కూల్చివేశారని దాఖలైన పిటిషన్ పై జస్టిస్ కె. లక్ష్మణ్ విచారణ చేపట్టారు. ఆధారాలు లేకుండా చర్యలు తీసుకోవద్దని తెలిపింది. తదుపరి విచారణ మార్చి 5కి వాయిదా పడింది.

## నేడు ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

నారాయణపేట జిల్లా అప్పక్‌పల్లిలో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన ఉమ్మడి మహబూబాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రారంభం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక ఉమ్మడి జిల్లాల్లో ప్రారంభం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టనున్నారు. నారాయణపేట జిల్లా అప్పక్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఉమ్మడి మహబూబాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తారు. తెలంగాణలో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఈ పథకాన్ని ఉమ్మడి మహబూబాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో మాత్రమే ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్‌ను మినహాయించి, మిగిలిన ఏడు ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రారంభించనున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి సంవత్సరం ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. గరిష్ఠంగా ఏడాదికి 4,50,000 ఇళ్లను ఇవ్వనుంది. ఇందిరమ్మ ఇళ్ల కోసం 80 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మొదటి విడతలో ఒక్కో మండలంలో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి మొత్తం 72,045 ఇళ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు వికారాబాద్, నారాయణపేట జిల్లాల్లో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం పోలేపల్లిలోని రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుండి నారాయణపేట జిల్లా అప్పక్‌పల్లికి చేరుకుంటారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ప్రారంభిస్తారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.

## మిర్చిధరలపై కేంద్రమంత్రి సమావేశం



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

ఏపీ మిర్చి పంటకు కనీస మద్దతు ధరపై వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్సింగ్ నేతృత్వంలో నేడు భేటీ జరగనుంది. మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం ద్వారా పంట మద్దతు ధరపై సంబంధిత వర్గాలతో చర్చించనున్నట్లు సమాచారం. ధరల పతనంపై సమీక్షతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతిపాదనలను పరిశీలించనున్నారు. కాగా నిన్న సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని మిర్చి రైతుల సమస్యను కేంద్రమంత్రికి వివరించిన సంగతి తెలిసిందే.

## తెలంగాణలో 8 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి,అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఈ తాజా బదిలీల్లో పలు వురు ఉన్నతాధికారులకు కొత్త బాధ్యతలు అప్పగించడంతో పాటు, కొన్ని కీలక విభాగాలకు అదనపు బాధ్యతలు కేటాయించారు.

తెలిసిన వివరాల ప్రకారం

1)కె. సురేంద్ర మోహన్ సహకార కమిషనర్‌గా నియమితులయ్యారు. అదనంగా మార్కెటింగ్ డైరెక్టర్ హోదాను కూడా చేపట్టనున్నారు.

2)ఎల్. శివకుమార్ – ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ సీఈవోగా బాధ్యతలు నిర్వహించిన శివకుమార్ ను సాధారణ పరిపాలన శాఖ లో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

3)ఆర్.వి. కర్ణన్ – ప్రస్తుతం ఉన్న బాధ్యతలతో పాటు ఆరోగ్యశ్రీ సీఈవో హోదా కూడా కలిగిన అధికారి కానున్నారు.

4)కె. హరిత – వాణిజ్య పన్నుల డైరెక్టర్ గా బాధ్య తలు చేపట్టనున్నారు.

5)యాస్మిన్ బాషా – ప్రస్తుత బాధ్యతలకు తోడు విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ హోదాను కూడా నిర్వహించనున్నారు.

6)కె. చంద్రశేఖర్ రెడ్డి – తెలంగాణ రాష్ట్ర ఫుడ్స్ ఎండీగా అదనపు బాధ్య తలు అందుకోనున్నారు.

7)సంచిత్ గంగ్వార్ – వనపర్తి అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనను నారాయణపేట అదనపు కలెక్టర్ గా బదిలీ చేశారు.

8)బి. శ్రీనివాస్ రెడ్డి టెక్స్‌టైల్స్, హ్యాండ్లూమ్స్ డైరెక్టర్‌గా ఉన్న శ్రీనివాస్ రెడ్డిని మాతృసంస్థకు తిరిగి బదిలీ చేశారు.

## పవన్పై అనుచిత పోస్ట్ కేసు నమోదు



ప్రయోగరాజు/ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్పై అనుచిత పోస్ట్ చేసిన వైసీపీ నాయకురాలు హర్షిణి రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల మహాకుంభమేళాలో పవన్ కల్యాణ్ పుణ్యస్నానం చేసిన వీడియోను అసభ్యకరంగా హర్షిణి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీనిపై జనసేన నాయకుడు యశ్వంత్ చిత్తూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో హర్షిణిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బ్రహ్మాస్త్రాన్ని బయటకు తీసిన కేసీఆర్

### టి జి కాంగ్రెస్ ప్రభుత్వంపై సమర శంఖం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

పూరించిన కేసీఆర్ బ్రహ్మాస్త్రాన్ని బయటకు తీశారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ గా మార్చడం, ఫెడరల్ ఫ్రంట్ సహా కొన్ని నిర్ణయాలతో తెలంగాణ సెంటిమెంట్ కు కేసీఆర్ దూరమయ్యారు. ఇప్పుడు మరోసారి తెలంగాణ సెంటిమెంట్ తోనే కేసీఆర్ రంగంలోకి దిగుతున్నట్లు తెలుస్తోంది. అందుకే చంద్రబాబు లక్ష్యంగా కేసీఆర్ విమర్శలు సంధిస్తున్నారు.

## గత 10 ఏళ్ల పరిపాలన పై చర్చిద్దాం రండిసీఎం రేవంత్ రెడ్డి!


### ఈ చర్చలో నేను ఓడితే ముక్కు నేలకు రాస్తాసీఎం రేవంత్ రెడ్డి, ఘాటు వ్యాఖ్యలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

నారాయణపేట, ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. పేదవాడి ఆత్మ గౌరవం ఇందిరమ్మ ఇండ్లు అని అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వా లని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈరోజు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు? :2004 నుంచి 2014 వరకు 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిం దని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఏ గ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని గుర్తు చేశారు. పది సంవత్సరాలు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే ఏనాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదని అన్నారు. తెలంగాణ సాధించుకున్న తరువాత కూడా ఈ జిల్లా కు న్యాయం జరగలేదని విమర్శించారు.కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించు కుపోతుంటే కేసీఆర్ నోరె త్తలేదు :గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదని రేవంత్? ఆరోపించారు. నెట్టెంపాడు, భీమ, సంగం బండం, కోయిల్‌సాగర్, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. పది సంవత్సరాల్లో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ ఏపీ సీఎం చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదని తెలిపారు. వైఎస్సార్, జగన్ పోతిరెడ్డి పాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదని విమర్శించారు.ఓడితే ముక్కు నేలకు రాస్తా తన మీద పగతో మక్తల్– నారాయణపేట–కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశా రని సీఎం ఆరోపించారు. ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారని అన్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారని, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారని, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉందని అన్నారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధమని, గత పదేళ్ల పాలనపై చర్చిద్దామని, ఈ చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. పది సంవత్సరాల్లో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారని, పాలమూ రు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మోసగాళ్ల మాటలు విని భూసేకర ణను అడ్డుకోవద్దని సూచించారు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. "ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్నారు. 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు. 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, బీఆర్?ఎస్? రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే సీఎంగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం. రండి, ప్రాజెక్టులు పూర్తి చేసినందుకు మేము ప్రయత్నిస్తుంటే, చేతకాని వాళ్లు మమ్మల్ని అడ్డుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి, ఘాటుగా వాక్యానించారు.


## ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక వెబ్సైట్.. దరఖాస్తు స్థితిని ఇలా చెక్ చేసుకోండి




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వెబ్సైట్ను రూపొందించింది. గూగుల్లోకి వెళ్లి https: //indirammaindlu. telangana. gov.in/applicantSearch దీనిని ఓపెన్ చేసిన తర్వాత ఆధార్ సంఖ్య నమోదు చేసి మీ అప్లికేషన్ ఏ స్థితిలోఉందో తెలుసుకోవచ్చు. మీ ఫోన్ నెంబర్ నమోదు చేసి, ఓటీపీ వచ్చాక పేరు, చిరునామా, ఇతరవివరాలు నమోదు చేయాలి.తర్వాత ఫిర్యాదుల కేటగిరీ ఆప్షన్ డ్యాష్బర్డుపై కనిపిస్తోంది.తర్వాత మిగిలిన సమాచారం కనిపిస్తుంది.

## ఆస్పత్రి నుండి సోనియా గాంధీ డిశ్చార్జ



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

న్యూఢిల్లీ : రాజ్యసభ సభ్యురాలు, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆస్పత్రి నుంచి శుక్రవారం డిశ్చార్జ్ అయ్యారు. గురువారం ఆమె అస్వస్థతకు గురవ్వడంతో నిన్న ఉదయం ఢిల్లీలోని గంగా రామ్ ఆస్పత్రిలో చేరారు. సోనియా గాంధీ పొత్తి కడుపు సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరారని,ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని డాక్టర్లు వెల్లడించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈరోజు మధ్యాహ్నం డిశ్చార్జ్ చేశారు.

## పాఠశాలకు హెచ్ ఎం గ్యాస్ సిలిండర్ స్టవ్ బడికి డొనేట్.చేశారు



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం రుద్రసముద్రం గ్రామం.ఎంపీ యుపిఎస్ రుద్ర సముద్రం పాఠశాల హెడ్మాస్టర్ గారైన శ్రీమతి హేమలత అంకుర్ యస్ ఏ సాంఘిక శాస్త్రము తన పాఠశాలకు మధ్యాహ్న భోజనం కార్మికుల కోరిక మేరకు వంట గ్యాస్ సిలిండర్ మరియు స్టవ్ ఉచితంగా అందించడం జరిగినది వంట కార్మికుల సౌకర్యార్థం విద్యార్థుల సౌకర్యార్థం హెడ్మాస్టర్ సుమారుగా 10,000 ఖర్చుతో కూడిన సిలిండర్ స్టవ్ ఇవ్వటం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రుద్ర సముద్రం పాఠశాల ఉపాధ్యాయులు.. హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు కుమార్ ప్రహల్లాద ఆంజనేయులు మంజులత వరుణ్ కుమార్ ప్రమీల దివ్య జ్యోతి .. మధ్యాహ్న భోజన కార్మికులు రీహన బేగం అంజమ్మ స్కావెంజర్స్ నర్సింలు సావిత్రి.. మొదలుకు వారు పాల్గొనడం జరిగింది మధ్యాహ్న భోజన కార్మికులు తమ పాఠశాల హెడ్మాస్టర్ మేడం కి ధన్యవాదములు తెలియజేయడం జరిగినది తమ యొక్క బాధలను గమనించి అడిగిన వెంబడే కాదనకుండా తమకు సిలిండర్ గ్యాస్ మరియు స్టౌ దానికి సంబంధించిన అన్ని సామాగ్రిని ఉచితంగా అందించడం వల్ల తమకు చాలా ఆనందంగా ఉంది అని తెలియజేయడం జరిగింది ప్రభుత్వం తరఫున ఇంతవరకు తమకు మధ్యాహ్న భోజన కార్మికులకు సిలిండర్

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సుందర్ రాజ్ యాదవ్ ను సమిష్టిగా గెలిపించుకుందాం

### బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నివాస్ న్యూస్

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ సతీమణి ఆశాజ్యోతి నెక్కొండ మండల వ్యాప్తంగా ప్రచారంతో పాటు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతి మాట్లాడుతూ ఈ సమాజ నవ నిర్మాణంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకం అయినది. అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ప్రైవేటు మరియు ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలంటే మీ మొదటి ప్రాధాన్యత ఓటు 19వ నెంబర్ లో వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అని అన్నారు.

డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ

ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల్లో బీసీ సంఘాలు, ఉపాధ్యాయులు, ఉద్యమకారులు, సామాజిక సంఘాలు బలపర్చిన అభ్యర్థి ఎస్ సుందర్ రాజ్ యాదవ్ ను గెలిపించుకోవడం కోసం నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని డ్యాగల శ్రీనివాస్ కోరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ సతీమణి ఆశాజ్యోతి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, నియోజకవర్గ నాయకులు మరుపల వీరస్వామి కురుమ, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి, నర్సంపేట మండల నాయకులు ఎల్లబోయిన కుమారస్వామి, నల్లబెల్లి మండల నాయకులు చల్లా నారాయణ, ప్రమోద్ కుమార్, గంద్రకోట రాకేష్ కుమార్ లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తేనే పురోభివృద్ధి..



నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : వ్యవస్థ కాని,సంస్థ కాని అందులోని ప్రతీ ఒక్కరు అంకిత భావంతో కృషి చేస్తేనే పురోభివృద్ధి ఉంటుందని ప్రొఫెసర్స్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ఆల్దాస్ జానయ్య అన్నారు. గత మూడు రోజులు గా స్థానిక వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాలల బోధనా సిబ్బంది జోనల్ స్థాయి సాహితీ,సంస్కృతి,క్రీడా పోటీలు ముగింపు కార్యక్రమానికి శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు.స్థానిక వ్యవసాయ కళాశాల లో జరిగిన పురోభివృద్ధికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె. హేమంత్ కుమార్ ను ఆయన ప్రశంసించారు.బోధన, బోధనేతర సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు కలిసికట్టుగా,క్రమశిక్షణతో కార్యనిర్వాహన చేస్తే విశ్వవిద్యాలయం వ్యవస్థని మరెంతో అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. మరో ముఖ్య అతిథి,విశ్వవిద్యాలయం అధికారి డీఎస్ ఏ( డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్ ) సీహెచ్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బోధనా సిబ్బంది ఆటలు పోటీలు ఎంతో ఘనంగా జరిగాయని కొనియాడారు.ఆటలు,క్రీడలు, సాంస్కృతిక,సాహిత్య పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరిని ప్రశంసించారు.అనంతరం వివిధ పోటీలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిధులుగా హాజరైన వారు అభినందించి బహుమతులను అందజేశారు. క్రీడలు,ఆటల పోటీల్లో ఓవరాల్ చాంపియన్ షిప్ ను పురుషుల విభాగంలో మధ్య తెలంగాణ జోన్,మహిళా విభాగంలో రాజేంద్రనగర్ జోన్ గెలుచుకున్నారు. సాంస్కృతిక పోటీల్లో మధ్య తెలంగాణ జోన్ విజయం సాధించారు.


## వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని వేరే స్థలానికి మార్చాలి సిపిఐ.



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకుగాను అమృత్ 2.0 కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా అమరచింతకు రెండు ట్యాంకుల నిర్మాణం చేపట్టాలని అధికారులు ప్రతిపాదించారు. అందులో ఒకటి అమరచింత పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ గ్రౌండ్లో నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కమిటీ మున్సిపల్ కమిషనర్ రవి బాబు కి వినతి పత్రం సమర్పించడం జెడ్ పి హెచ్ ఎస్ ప్రాంగణంలో కాకుండా ట్యాంక్ నిర్మాణాన్ని ఇతర స్థలానికి తరలించాలని భవిష్యత్తులో విద్యార్థుల అవసరాల దృష్ట్యా స్థలాన్ని విద్యార్థుల యొక్క సాంస్కృతిక, సాంకేతిక తరగతుల నిర్మాణానికి, గ్రంథాలయ అభివృద్ధికి, మరియు ఆట స్థలానికి ఇబ్బందిగా మారుతుందని వివిధ రకాల అవసరాలకు వాడుకునేందుకు ఈ ట్యాంక్ నిర్మాణం ఆటంకంగా మారుతుందని, ఆ స్థలాన్ని విద్యార్థుల అవసరాలకు తప్ప ఇతర నిర్మాణాలు చేపట్టకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అబ్రహం ,పట్టణ కార్యదర్శి ఏ. భాస్కర్ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎండి కుతుబ్, రవీందర్, శ్యాంసుందర్, రామచందర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు .

## భారత్ కు చెందిన మహిళకు అరుదైన గౌరవం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

భారత కు చెందిన ప్రముఖ జీవశాస్త్రవేత్త పర్యావరణ సంరక్షరాలు పూర్ణిమ దేవి, బర్మాన్ కు అరుదైన గౌరవం దక్కింది ఉమెన్ ఆఫ్ ది ఇయర్2025 జాబితాను టైమ్స్ మ్యాగజైన్ లో చోటు దక్కించుకున్న భారత్ నుంచి ఎన్నికైన ఏకైక మహిళ పూర్ణిమా దేవి, బర్మాన్, కావడం విశేషం వివిధ దేశాలకు చెందిన 13 మందికి ఈ జాబితాలో చోటు దక్కగా.. వారిలో కేవలం ఒకే ఒక్క భారతీయ మహిళ ఉంది. ఆవిడే అస్సాంకు చెందిన భార తీయ జీవన శాస్త్రవేత్త, వన్యప్రాణుల సంరక్షణాధి కారి 45 ఏళ్ల పూర్ణిమా దేవి బర్మాన్ ఈ సందర్భంగా పూర్ణిమా దేవి బర్మాన్ గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం. అస్సాంలోని బ్రహ్మపుత్ర నది ఒడ్డున్న ఉన్న గ్రామంలో పెరిగిన పూర్ణిమా దేవికి చిన్నప్పటి నుంచి ప్రకృతి, పక్షులు అంటే ప్రేమ. ఆ ఆసక్తితోనే ఆమె జంతుశాస్త్రంలో పీహెచ్డీ చేశారు. ఆ సమయంలోనే గ్రేటర్ ఆజిటెంట్ స్టార్క్ అనే కొంగల జాతి గురించి పలు ఆసక్తికర విషయాలు తెలుసుకుంది. అరుదైన జాతికి చెందిన ఈ కొంగలు అంతరించిపోవ డాన్ని గుర్తించి.. వాటి సంరక్షణకు చర్యలు తీసుకో వాలని నిర్ణయించుకున్నా రు. అందులో భాగంగా 2007లో కొందరు మహిళలతో 'హర్గిల ఆర్మీ'ని తయారు చేశారు..

## పంట చేన్లో క్షుద్ర పూజల కలకలం



ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

వైరా మున్సిపాలిటీ ఇందిరమ్మ కాలనీ సమీపంలో పంట చేనులో క్షుద్ర పూజల కలకలం భయభ్రాంతులకు గురైన స్థానిక రైతులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన రైతులు

## వైజాగ్ స్టీల్ ప్లాంట్లో సమ్మె సైరన్



వైజాగ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

మార్చి 7వ తేదీ నుంచి సమ్మె చేపట్టనున్నట్లు కార్మిక సంఘాలు ప్రకటించి, యాజమాన్యానికి నోటీసులు ఇచ్చాయి.. కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు, సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వంటి పరిణామాలతో కార్మికులు సమ్మె చేస్తున్నట్టు తెలిపారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని దర్శించుకున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.





నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా. లో పర్యటన భాగంగా. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం సందర్శించి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆర్చకుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు దామోదర రాజనర్సింహా జూపల్లి కృష్ణారావు పొంగులేటి శ్రీనివాస రెడ్డి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

## నేడు ప్రపంచం ఆర్థిక సంక్షోభం లో ఉంది - దానికి పెట్టుబడిదారీ వ్యవస్థే కారణం

నివాస్ న్యూస్ న్యూస్ నర్సంపేట డివిజన్



రెడ్ బుక్ డే సందర్భంగా నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగిన సభలో యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఈ సందర్భంగా మాట్లాడుతూ 21-2-2025 రోజున కమ్యూనిస్టు ప్రణాలిక 1848 ఫిబ్రవరి 21 రోజున విడుదల రోజు ను ప్రపంచ వ్యాప్తంగా నేడు రెడ్ బుక్ డే గా నిర్వహిస్తున్న సందర్భంగా యంసిపిఐ (యు) నర్సంపేట డివిజన్ కార్యాలయం ఓంకార్ భవన్ లో డివిజన్ కార్యదర్శి ఎండి.రాజ సాహెబ్ అధ్యక్షతన స్టడీ సర్కిల్ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ నేడు సామ్రాజ్య వాదం, పెట్టుబడి దారీ విధానం పెద్ద సంక్షోభం లో కొట్టుమిట్టాడుతున్న తీరు నేడు అమెరికా అనుసరిస్తున్న విధానం ద్వారా బట్టబయలు అవుతుంది అని, కార్పోరేట్ ఆర్ధిక విదానాలు అనుసరించిన శ్రీలంక లో ఆర్దీక సంక్షోభం ఏర్పడి నేడు అక్కడ వామపక్ష ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని, అనేక పెట్టుబడి దారీ దేశాలు ఋణగ్రస్త దేశాలుగా మారుతున్న తీరు, ఇండియా లో కూడా పైకి బిజెపి నరేంద్ర మోదీ కనిపిస్తున్న వెనుకాల కార్పోరేట్ అధిపతులు శాసిస్తున్న తీరు 78 సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేనంతగా నేడు ఇండియా అప్పుల ఊబిలోకి కూరుకుపోయిన విధానం పరిశీలిస్తే కమ్యూనిస్టు ప్రణిళిక లో చెప్పినట్లు ప్రపంచంలో పెట్టుబడి దారీ వ్యవస్థ అంతిమ దశలో ఉన్నది అని రానున్నది సోషలిస్టు విప్లవ వ్యవస్థే అని చరిత్ర ఋజువు కనిపిస్తుంది అని చీటికి మాటికి రంకెలు వేసే అమెరికా ద్వంద్వ విధానాలు ప్రపంచ మానవాళి మనుగడకు పెను ముప్పు అని అమెరికా నుంచి భారతీయ విద్యార్థులను పాశవికంగా బేడీలు వేసి తరలిస్తున్న మోదీ అమెరికా వెళ్లి వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దూకుడు తగ్గక పోవడం భారత దేశ ఆత్మగౌరవం, స్వావలంబన కు పెద్ద దెబ్బ కార్పోరేట్ లకు గులాం గిరీ చేస్తున్న భారత పాలకుల చాతగాని విధానం స్పష్టం చేస్తుంది అని అన్నారు. కామ్రేడ్ మార్క్స్ చెప్పినట్లుగా భారత దేశంలో ఉన్న పరిస్థితుల్ని అద్యనం చేయడంలో ఆచరించటం లో కమ్యూనిస్టు పార్టీ లు వెనుక బడ్డ విధానం గుర్తించాలని దేశంలో ఉన్న కుల,మత సమస్యలను బిజెపి ఉపయోగించి ఫాసిస్టు మనువాద పాలనకు తగిన చట్టబద్దత ను సృష్టించాలని చూస్తుంది అని, అయితే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్రూపోందించిన రాజ్యాంగ విధ్వంసం నకు పూనుకోవడం జరుగుతున్న తీరు గమనించి కమ్యూనిస్టు లు - అంబేద్కర్ వాదులు ఏకం కావాలి అని యంసిపిఐ(యు) పిలుపునిచ్చి కలిసి వస్తున్న వారితో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ తో ముందుకు వెలుతున్న ది అని మార్క్సిజం శాస్త్రీయ సిద్ధాంతం తప్ప పిడివాద సిద్ధాంతం కాదని దేశంలో ఉన్న కుల సమస్యను అవగాహన చేసుకొని కమ్యూనిస్టు లు దేశం లో తగిన కార్యాచరణ ను కమ్యూనిస్టు ప్రణాళిక వెలుగులో ఆచరించాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నిబందనావళి పై స్టడీ సర్కిల్ జరిగింది. ఈ కార్యక్రమంలో యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, ములుగు జిల్లా కార్యదర్శి గుండె బోయిన చంద్రయ్య, వరంగల్ జిల్లా సహయ కార్యదర్శి నర్రా ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు,వంగల రాగసుద, నాగెల్లి కొమురయ్య మండల కార్యదర్శులు సింగతి.మల్లికార్జున్.కలకోట్ల యాదగిరి. గాజుల వెంకటయ్యతదితరులు పాల్గొన్నారు.

## ఒక్క పర్యటనలో నారాయణపేట జిల్లాలో. అనేక శంకుస్థాపనలు. అనేక కార్యక్రమాలు





నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.రాష్ట్రంలో మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి వీలుగా ప్రతి జిల్లా, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తొలి దశలో జిల్లా కేంద్రాల్లో ఆ తర్వాత ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్కొక్క పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకోవడానికి ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రభుత్వ భూమిని గుర్తించాలని చెప్పారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో దేశంలోనే మొట్టమొదటిదిగా నారాయణపేట జిల్లా అప్పకపల్లిలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ను మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం మహిళా సంఘాలను ఉద్దేశించి మాట్లాడారు. పట్టణ, గ్రామీణ సంఘాలన్న తారతమ్యాలు లేకుండా మహిళలంతా ఒక్కటే. తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళల్ని స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేర్చాల్సిన అవసరం ఉన్నది. కోటి మందిని చేర్చుకుని అవకాశం వస్తే ఏదో ఒకరోజు మహిళలందరూ హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు మొత్తం మన మహిళా శక్తిని ప్రపంచానికి చాటుదాం. ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి గారిని కూడా ఆహ్వానిద్దాం. ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తోంది. ప్రజా పాలనలో మహిళలకే తొలి ప్రాధాన్యత ఉంటుంది. వారు ఆత్మగౌరవంతో బతికినప్పుడే ఆ కుటుంబాలు నిలబడుతాయి. మహిళా సంఘాలకు ఇప్పటికే అనేక పనులు అప్పగించాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ, స్కూళ్లల్లో పిల్లల యూనిఫామ్‌లు కుట్టించే కార్యక్రమాలను అప్పగించాం. ఐకేపీ కేంద్రాలు మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. మహిళా సమాఖ్యల ద్వారా 600 బస్సులు ఆర్టీసీకి అద్దెకు నడిపించే కార్యక్రమం ప్రారంభమైంది. దేశంలోనే మొట్టమొదటిసారి తెలంగాణలో 1000 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను పెట్టే అవకాశం కల్పించాం. అదానీ, అంబానీలతో పోటీపడి సోలారు విద్యుత్ ఉత్పత్తి చేసే వ్యాపారాన్ని ఆడబిడ్డల చేతికి ఇచ్చాం. గ్రామాల్లో మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను మార్కెట్ చేసుకోవడానికి వీలుగా హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో అత్యంత ఖరీదైన మూడున్నర ఎకరాల స్థలంలో 150 స్టాల్స్ ఏర్పాటు చేశాం. 67 లక్షల మహిళా సంఘాల సభ్యులకు వెయ్యి కోట్ల రూపాయల మేరకు వెచ్చించి ఏటా రెండు చొప్పున 1.3 కోట్ల నాణ్యమైన చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. పాఠశాలల్లో ముఖ్యంగా ఆడపిల్లల బాధలు వారి తల్లులకే ఎక్కువగా తెలుస్తాయి. అందుకే స్కూళ్ల నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. బడులను బాగా చూసుకోవాలి. నిధులు ప్రభుత్వం ఇస్తుంది. నిర్వహణ మీరు చూసుకోవాలి. నిర్వహణ సరిగా చేయకపోతే ప్రయోజనం ఉండదు. టీచర్లు రాకపోతే కలెక్టర్లకు ఫిర్యాదు చేయండి. టీచర్లు రాకపోతే ప్రభుత్వం ఎంత ఖర్చు చేసినా ప్రయోజనం లేకుండా పోతుంది.

ఊర్లో గుడి కోసం మనమంతా తలా ఒక చేయి వేసి ఎలా అభివృద్ధి చేసుకుంటున్నామో అదే తరహాలో బడిని కూడా ఆ రకంగా నిర్వహించుకోవాలి. గుడిని ఎంత పవిత్రంగా నిర్వహించుకుంటామో బడిని కూడా అదే తీరులో చూసుకోవాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు ధనసరి సీతక్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లోక్‌సభ సభ్యులు డీకే అరుణ , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన శాసనసభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కష్టాలపై డీకే శివకుమార్ సంచలన వ్యాఖ్యలు

నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్. బెంగళూరులో ట్రాఫిక్ కష్టాలు, రోడ్ల దుస్థితిపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. సిటీ రోడ్లను బాగు చేయడం దేవుడి వల్ల కూడా కాదని చెప్పారు. నగరంలో జనసాంద్రత విపరీతంగా పెరిగిపోయిందని, వాహనాల సంఖ్య కూడా భారీగా పెరిగిందని అన్నారు. ప్రస్తుతం బెంగళూరు జనాభా 1.4 కోట్లు దాటిందని, సిటీలో రిజిస్టర్ అయిన వాహనాల సంఖ్య 1.1 కోట్లు అని వెల్లడించారు. నిత్యం బిజీగా రాకపోకలు సాగించే వాహనాల కారణంగా రోడ్లపై తరచూ గుంతలు ఏర్పడుతున్నాయని వివరించారు.

# పాలమూరు ప్రజలు భిక్ష పెడితే కేసీఆర్ ఎంపీ అయ్యిండు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

సీఎం రేవంత్ రెడ్డి పదేళ్ల కేసీఆర్ పాలనలో పాలమూరు ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదు ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కేసీఆర్ దోచుకున్నారు పాలమూరు పేదరికాన్ని చూపించి మార్కెటింగ్ చేసుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి


# గుండెపోటుతో పదవ తరగతి విద్యార్థిని మృతి



కామారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం సింగరాయిపల్లికి చెందిన శ్రీనిధి (14) ఓ ప్రైవేట్ స్కూల్లో పదవ తరగతి చదువుతోంది ఎప్పటిలాగే ఉదయం పాఠశాలకు నడుచుకుంటూ వెళ్తుండగాఒక్కసారిగా కుప్పకూలి.ఆసుపత్రికి తరలించే లోపే మృతి....

# 24 నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ పునఃప్రారంభం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

టీజీ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ పనుల్లో అవకతవకలు గుర్తించేందుకు ఏర్పాటైన న్యాయ కమిషన్ ఈ నెల 24 నుంచి మలిదశ బహిరంగ విచారణను ప్రారంభించనుంది. గత ప్రభుత్వంలో పనిచేసిన ఐఏఎస్లు, మాజీ ఈఎన్సీలు సహా కీలక వ్యక్తులను కమిషన్ విచారణకు పిలిచే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. గత నెలలో పలువురిని విచారించి, వాంగ్మూలాలను కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ నమోదు చేసిన సంగతి తెలిసిందే.

## రెక్కల రామక్క జాతరలో పాల్గొన్న ఎస్పీ..

నివాస్ న్యూస్ ప్రతినిధి

ఆళ్ళపల్లి : ఆళ్ళపల్లి మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో జరుగుతున్న కొమరం వంశీయుల ఆహ్వానం మేరకు వారి ఇలవేల్పు రెక్కల రామక్క జాతరలో నాల్గో రోజు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పాల్గొని, దేవతను దర్శించుకున్నారు. అనంతరం రెక్కల రామక్క చరిత్ర గురించి ఎస్పీ ఆలయ కమిటీ పూజారులు, కొమరం వంశీయులను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం రెక్కల రామక్కపై అధ్యయనం చేసిన పుస్తకాన్ని ఎస్పీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డీఎస్పీ చంద్రభాను, టేకులపల్లి సీఐ టి.సురేశ్, ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై ఈ.రతీష్, కొమరం వంశీయులు హనుమంతరావు, రాంబాబు, వెంకన్న, సత్యనారాయణ, వెంకటకృష్ణంరాజు,వెంకటేశ్వర్లు, సతీష్, నర్సింహారావు, పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో బగ్గు మన్న పాడి రైతులు

## మంత్రి పొన్న ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో పునర్ ప్రారంభం



రాజన్న జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పాడిరైతులు 20 వేల మందికి జీవనాధార మైన అగ్రహారం పాలశీతలీ కరణ కేంద్రాన్ని సీజ్ చేయ డంపై గురువారం రాత్రి పాడి రైతులు బొగ్గుమ న్నారు. పాలకేంద్రం ఎదుట హైవే పై వందలాది మంది రైతులు సుమారు 3 గంటలకుపైగా రాస్తారోకో నిర్వహించారు. రాత్రి సమయంలో గ్రామాల్లోని పాలకేంద్రాల వద్ద నిరసనలకు దిగారు. పలుచోట్ల పాలు పారబోసి రైతు కుటుంబాలు ఆందోళనలకు దిగారు. దీంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి ప్రభుత్వ అధికారులు.. రాత్రి 9 గంటలకు మళ్లీ పాలకేంద్రాన్ని తెరిచారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చంద్రగిరి పంచాయతీ పరిధిలోని అగ్రహారం వద్ద కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ పాలశీతలీకరణ కేంద్రాన్ని అధికారులు ఎలాంటి నోటీస్ ఇవ్వకుండానే సీజ్చేశారు. ఇది అధికార యం త్రాంగం కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని, అధికార పార్టీ నేతల కనుసైగతోనే ఇలాంటి కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారుల తీరుకు వ్యతిరేకంగా నినదించారు. మూడు గంటలపాటు ధర్నా చేయగా, అరకిలోమీటరు మేర వాహనాలు నిలిచి పోయాయి. వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, డీఆర్డీఏ శేషాద్రి వారిని సముదా యించే ప్రయత్నం చేయగా.. ఎటు వంటి నోటీసు ఇవ్వకుండా నే పాల కేంద్రాన్ని ఎలా సీజ్ చేస్తారని అధికారులను నిలదీశారు. ప్రత్యామ్నాయ ఏర్పా ట్లు చేస్తున్నామని, విజయ డెయిరీకి పోయాలని ఆర్డీవో రాజేశ్వర్ సూచించగా, రైతులు మండిపడ్డారు. బయటనైనా పారబోస్తాం గానీ, విజయ డెయిరీకి పోసేది లేదని తేల్చిచెప్పారు. రాజకీయ కక్షతోనే అధికా రులు తమ పాలకేంద్రాన్ని సీజ్ చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుం దని రైతులను పోలీసులు ఈడ్చుకెళ్లి రోడ్డుపక్కన పడేసి, ట్రాఫిక్ను క్లియర్ చేశారు.

# త్వరలో హైదరాబాద్ లో మిస్ వరల్డ్ కాంపిటీషన్స్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

72వ మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్లో జరగనున్నాయి. ఈ ఏడాది మే 7 నుంచి 31 వరకు పోటీలు కొనసాగనున్నాయి. ఓపెనింగ్, క్లోజింగ్ సెర్మనీ, గ్రాండ్ ఫినాలే జరగనుంది. ఈ పోటీల్లో 120 దేశాల యువతులు అలరించనున్నారు. ఇందులో పాల్గొనే వారి వయసు 17 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి. ఎలాంటి క్రిమినల్ రికార్డ్స్ ఉండకూడదు. ఏ దేశంలో పుడితే ఆ దేశం నుంచి మాత్రమే ప్రాతినిధ్యం వహించాలి. విజేతకు వజ్రాల కిరీటం అందిస్తారు.

# 300 కేజీల గంజాయి సీజ్ సీపీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

ఎల్బీనగర్ఎస్ఓటి పోలీసులు 300 కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ. అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్ ను పోలీసులు అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. అరకు నుంచి మహారాష్ట్రకు గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు సమాచారం రావడంతో స్క్రాప్ మెటీరియల్ మధ్యలో గంజాయి పెట్టి తరలిస్తుండగా ఎల్బీనగర్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నట్లు వెల్లడించారు.

# తనకంటే 20 ఏళ్లచిన్న వయసు ఉన్న అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకున్న జాయింట్ కమిషనర్

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

తన కంటే 20 ఏళ్ల చిన్న వయసున్న అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకున్న జీహెచ్ఎంసీ జాయింట్ కమిషనర్ జానకిరామ ఇద్దరిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకొని దేహశుద్ధి చేసిన భార్య గత కొద్ది రోజులుగా వారాసిగూడలో అక్రమ సంబంధం పెట్టుకున్న అమ్మాయితో ఉంటున్న జానకిరామ్ భర్త జానకిరామ్ కొన్ని రోజుల నుండి ఇంటికి రాకపోవడంతో, ఎక్కడికి వెళుతున్నాడని నిఘా పెట్టి రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్న భార్య జానకిరామ్ ఎక్కడ పనిచేసినా అక్కడ ఆఫీసులో ఉన్న అమ్మాయిలతో అక్రమ సంబంధాలు పెట్టుకుంటాడని అంటున్న



భార్య కళ్యాణి ఘటన స్థలానికి చేరుకొని ఇద్దరిని అదుపులోకి తీసుకున్న వారాసిగూడ పోలీసులు

# చిరంజీవి తల్లికి అస్వస్థత అంటూ వార్తలు. మెగాస్టార్ టీమ్ స్పందన

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

అంజనాదేవి అస్వస్థతకు గురయ్యారనే వార్తల్లో నిజం లేదన్న చిరంజీవి టీమ్ సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగానే ఆసుపత్రికి తీసుకెళ్లినట్టు వెల్లడి ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగుందన్న టీమ్ మెగాస్టార్ చిరంజీవి తల్లి అంజనాదేవి అస్వస్థతకు గురయ్యారంటూ ఉదయం నుంచి వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ తెల్లవారుజామున ఆమెను హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. తల్లి అనారోగ్యం విషయం తెలిసి విజయవాడ నుంచి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హుటాహుటిన హైదరాబాద్ చేరుకున్నారని కూడా వార్తలు వచ్చాయి. పవన్ కల్యాణ్ విజయవాడలో ఈ రోజు కార్యక్రమాలను, అధికారులతో సమీక్షలను రద్దు చేసుకున్నారని అధికార వర్గాలు తెలిపాయి. మరోవైపు అంజనాదేవి అస్వస్థతకు గురయ్యారనే వార్తలపై చిరంజీవి టీమ్ స్పందించింది. ఆ వార్తల్లో నిజం లేదని తెలిపింది. కేవలం సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగానే ఆమెను గత



వారం ఆసుపత్రికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉందని వెల్లడించారు.

# శివరాత్రి వేడుకలకు ముస్తాబవుతున్న వేములవాడ రాజన్న ఆలయం

రాజన్నజిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

శివరాత్రి వేడుకలకు వేములవాడ శ్రీ రాజరా జేశ్వరస్వామి దేవాలయం ముస్తాబవుతుంది, 25,26 27, మూడురోజుల పాటు జాతర మహోత్సవాలు జరగనున్నాయని, ఆలయ అధికారులు తెలిపారు. ప్రభుత్వం తరపున మంత్రు లు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. టీటీడీ తరపున పట్టు వస్త్రాలను అధికారులు సమర్పించనున్నారు. రెండువేల మంది పోలీసు లతో పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ సుమారు వెయ్యి బస్సులను ఏర్పాటు చేసింది. రాజన్న దర్శనానికి నాలుగున్నర లక్షల మంది వస్తారని అధికారుల అంచనా. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు, భక్తుల రద్దీని దృష్టిలోపెట్టుకొనిసొంతవాహనాలలో వచ్చేవారు తిప్పాపూర్ వద్దవాహనాలను పార్కింగ్ చేసుకోవాలని, తిప్పాపూర్ నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని ఆర్టీసీ అధికారులు సూచించారు.



# నూతన ఇసుక తవ్వకాల పాలసీలో మానవ శక్తికి ప్రాధాన్యం ఇవ్వాలి

## హైకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న నూతన ఇసుక తవ్వకాల పాలసీలో మానవ శక్తిని వినియోగించడం తప్పనిసరి చేయాలని హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ నాయకుడు పిట్టా శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.

ఇసుక తవ్వకాలపై ప్రధాన సూచనలు

ప్రతీ శ్రామికుడికి కనీస వేతనం రూ. 2000 గా నిర్ణయించాలి

అధిక లోతు తవ్వకాలను గోదావరి పరివాహక ప్రాంతాల్లో నిరోధించాలి.

ప్రకృతి సమతుల్యత దెబ్బతినకుండా ఇసుక తవ్వకాలు జరపాలి.

బోర్ బావుల ఎండిపోవడం, నీటి సరఫరా కోల్పోవడాన్ని నివారించాలి.

ఇసుక లారీలు అధిక లోడ్ తో వెళ్లకుండా నియంత్రణ విధించాలి.

అధిక వేగంతో వెళ్లే లారీల వల్ల ప్రాణాలు కోల్పోతున్న బాధిత కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలి.

శ్రామికుల కుటుంబాల పిల్లలకు ఉచిత విద్యా, వైద్యం అందించాలి.

ఇసుక తవ్వకాల లాభాల్లో శ్రామికులకు వాటా (సింగరేణి మాదిరిగా) కల్పించాలి.

ఇసుక ఆదాయాన్ని ఆలయాల అభివృద్ధికి వినియోగించాలని విజ్ఞప్తి:

ఇసుక తవ్వకాల్లో వచ్చే ఆదాయాన్ని గిరిజనులకు అందించడంతో పాటు, మండలాల దేవాలయాల అభివృద్ధికి కేటాయించాలని పిట్టా శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా,

భద్రాచలం: శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి

దుమ్ముగూడెం: పర్ణశాల, శ్రీ సీతారామయ్య ఆలయం, ముత్యాలమ్మ ఆలయం

చర్ల: తేగడ వీరభద్ర స్వామి ఆలయం పునర్నిర్మాణం, శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయం, శివాలయం



వెంకటాపురం: పద్మావతి అలివేలుమంగా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం

మంగపేట: హేమాచల లక్ష్మీ నరసింహస్వామి ఆలయం

ప్రభుత్వానికి వినతిపత్రం

ఈ ప్రతిపాదనలను సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర మంత్రులకు, బీఆర్ఎస్ నాయకులకు అధికారికంగా అందజేసినట్లు పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు.

సమాజ హితం కోసం ఈ మార్పులు అవసరం

ఇసుక తవ్వకాలను క్రమబద్ధీకరించి, శ్రామికుల హక్కులను పరిరక్షించేందుకు, దేవాలయాల అభివృద్ధికి ఈ నూతన పాలసీ మార్గదర్శకంగా నిలవాలని పిట్టా శ్రీనివాసరెడ్డి హితవు పలికారు.

# కల్యాణమండపం నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం..

నివాస్ న్యూస్ ప్రతినిధి బెజ్జంకి : మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం పై అంతస్తులో సకల సౌకర్యాలతో అత్యాధునికంగా నిర్మించిన ఏసీ కల్యాణమండపం నిర్వహణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పీఏసీఎస్ సీఈఓ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏడాది పాటు నిర్వహణకు రూ.12 లక్షలుగా నిర్ణయించామని ఆసక్తిగలవారు ఈ నెల 28 వరకు రూ.50 వేలు నగదు జమ చేసి పీఏసీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సీఈఓ పేర్కొన్నారు.

# పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గాజువాక నియోజకవర్గానికి వివిధ విభాగాల అధ్యక్షుల నియామకంసమన్వయకర్త దేవన్ రెడ్డి!



**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21**

జన హృదయ విజేత,యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ(వైయస్సార్సీపీ) జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం"ఉక్కు వాడ"గా ప్రపంచ వ్యాప్తంగా విశేషమైన ఖ్యాతినార్జించిన గాజువాక నియోజకవర్గానికి వైయస్సార్సీపీ వివిధ విభాగాల అధ్యక్షులను నియమించడం జరిగిందని వైయస్సార్సీపీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త,టీఎన్ఆర్ విద్యా సంస్థల అధినేత తిప్పల దేవన్ రెడ్డి అన్నారు,నూతనంగా నియమితులైన పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షుల వివరాలు గాజువాక పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ కొయ్య భారతి(మున్సిపల్ విభాగం),జీవీఎంసీ మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు పల్లా చినతల్లి(మహిళా విభాగం),ఇల్లపు శ్రీనివాస్(యువజన విభాగం),ఉక్కు కార్మికనేత చిత్రాడ వెంకటరమణ(బీసీ సెల్),మార్టుపూడి పరదేశి(ఎస్సీ సెల్),శెట్టి నిఖిల్ వర్ధన్(విద్యార్థి విభాగం),ఎండీ నజీర్(మైనార్టీ సెల్),కొత్తపల్లి నాగరాజు(క్రిస్టియన్ సెల్),మామిడి శ్రీనివాస్(వాలంటరీ విభాగం),కొల్లిపాక అప్పారావు(చేనేత విభాగం),బోర వేణుశ్రీ(అంగన్వాడీ విభాగం),పిన్నింటి పరమేశ్వర రావు(సోషల్ మీడియా),చిప్పుళ్ళ వెంకట అప్పారావు(దివ్యాంగుల విభాగం),గుల్లం శ్రీనివాస రావు(గుల్లం శ్రీను)(పబ్లిసిటీ వింగ్)లకు అధ్యక్షులుగా నియమించడం జరిగిందని నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి తెలియజేశారు.

# తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్.



**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

శుక్రవారం షామీర్పేట్ తహసిల్దార్ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు తాసిల్దార్ యాదిరెడ్డి రికార్డుల వివరాలను అదనపు కలెక్టర్ కు వివరించారు అనంతరం అదనపు కలెక్టర్ రికార్డ్ రూమ్ లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఈడీఎం శ్రవణ్ డిప్యూటీ తాసిల్దార్ సంయుక్త తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ ఫెడ్ డీఓ సస్పెండ్..




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అశ్వారావుపేట : ఆయిల్ ఫెడ్ అశ్వారావుపేట డివిజనల్ అధికారి బాలకృష్ణ ను సస్పెండ్ చేస్తూ తెలంగాణ నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమైక్య లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ భాష గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం రేగళ్లపాడు నర్సరీలో రూ.80 వేల ఆయిల్ ఫాం మొక్కలను అనుమతి లేకుండా ధ్వంసం చేసిన ఘటనపై ఈ నిర్ణయం తీసుకున్నట్లు శుక్రవారం ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ ధృవీకరించారు.

# జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో కలసిన ఎమ్మెల్యేలు అమిలినేని, కాలువ




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21**

కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ని, పలు శాఖల అధికారులను కలసిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు బీటీపీ కాలువ కోసం ఇంకా సేకరించాల్సిన భూమి, ఆగిన పనులు తిరిగి ప్రారంభించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, భూములు ఇచ్చిన రైతులకు అందాల్సిన పరిహారం కూడా వీలైనంత త్వరగా ఇచ్చేలా చూడాలని కలెక్టర్ ను కోరారు.. వేసవి కాలం వస్తున్నందున గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు.జిల్లా కలెక్టర్ స్పందించి తప్పకుండా బీటీపీ పనులు, అవసరమైన భూమి సేకరించేందుకు, రైతులకు అందాల్సిన పరిహారం ఇచ్చేందుకు, తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు అధికారులకు ఆదేశాలు ఇస్తామని తెలిపారన్నారు.

# వెనుకబడిన విద్యార్థులను గుర్తించి కంప్యూటర్లను మరియు ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలి :జిల్లా కలెక్టర్




**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

శుక్రవారం పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా రాష్ట్రంలోని ఎంపిక కాబడిన 6 జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఐ విజయ్ కుమారి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో చేపటనున్న ఈ పైలెట్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్లను మరియు ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా రాష్ట్ర విద్యాశాఖ ద్వారా అందజేసే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ ద్వారా, పాఠశాలలో భాషా గణిత సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి ఈ ప్రత్యేకమైన టూల్ ద్వారా విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందించే దిశగా ఈ పైలెట్ ప్రాజెక్టు విజయవంతం చేయాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా కంప్యూటర్లను మరియు ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు ఇప్పటికే కంప్యూటర్ లు అందుబాటులో ఉన్న పాఠశాలల్లో వెంటనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, మరికొన్ని పాఠశాలల్లో కూడా మౌలిక వసతులు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని వివరించారు.

# జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక

## చిన్న,మధ్యతరహా పత్రికలకు నిభందనలు మేరకు ప్రకటనలు

## ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతులు

విశాఖపట్నం, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21

చిన్న,మధ్య తరహా పత్రికల సమస్యలపై జర్నలిస్టులు అందించిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని విశాఖ జిల్లా రెవెన్యూ అధికారి(డిఆర్వో) భవానీ శంకర్ తెలిపారు. శుక్రవారం ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో బ్రాడ్కాస్ట్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్లకు చెందిన పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్వోను కలసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం(ఎన్ఎజె) కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు చిన్న,మధ్య తరహా పత్రికలకు సంబంధించిన సమస్యలను డిఆర్వోకు విపులంగా వివరించారు. అనంతరం డిఆర్వో వాటిని నిశితంగా పరిశీలించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ఆయా వినతులను పంపిస్తామన్నారు. చిన్న.మధ్య తరహా పత్రికలకు నిబంధనల ప్రకారం ప్రకటనలిస్తున్నట్లు డీఆర్వో చెప్పారు.జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం తమ వంతు సహకారం అందిస్తా మని, సమ న్యాయం పాటిస్తామని డి అర్ ఓ చెప్పారు.అనంతరం పాత్రికేయులతో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, అర్బన్ అధ్యక్షుడు పి.నారాయణ్ మాట్లాడుతూ అర్హతలు కలిగిన చిన్న,మధ్య తరంహా పత్రికలకు వెంటనే ఎంప్యానల్ మెంట్ ప్రక్రియను పూర్తిచేయాలని,అలా వెంటనే వీలుకాని పక్షంలో అర్హత కలిగిన పత్రికలకు సమానంగా అక్రిడేషన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. ఇక



చిన్నపత్రికలకు ప్రతి ఏటా ప్రకటనలిచ్చి ప్రోత్సాహం అందించాలని కోరారు. ఇళ్ల స్థలాల సమస్యతో పాటు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఈనెల 28న అమరావతిలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులను తమ రాష్ట్ర కార్యవర్గంతో కలసి నివేదిస్తామన్నారు.ఇటీవల తాము నిర్వహించిన సమావేశంలో తీర్మానాలను ప్రభుత్వానికి నివేదిస్తున్నట్లు వీరు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ రావు, బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, చిన్న పేపర్ల అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహనరావు, కార్యవర్గ సభ్యులు డిపి నాయుడు, వరప్రసాద్ ,బి ప్రసాద్ , నెలరోజు, చక్రవర్తి ,రాజశేఖర్,పూతి వెంకటరెడ్డి, బి నాయుడు, శ్రీలత, రేణుక, పట్నాయక్, శిరీష, వసంత్, గణేష్ రెడ్డి, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టి పరిస్థితుల్లోనూ మనం మనోస్త్యైర్యాన్ని కోల్పోరాదుసమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రుడిని పరామర్శ

గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 21ఎంతటి క్లిష్టమైన పరిస్థితుల్లోనైన మనం మనోస్త్యైర్యాన్ని కోల్పోరాదని, ఏటికి ఎదురీదిన నాడే అఖండమైన మన సంకల్పం ప్రస్ఫుటం అవుతుందని వైయస్సార్సీపీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త టీఎన్ఆర్ విద్యా సంస్థల అధినేత తిప్పల దేవన్ రెడ్డి అన్నారు,గాజువాక నియోజకవర్గంలోనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)86వ వార్డు పరిధిలో ఉన్న వడ్లపూడి గ్రామానికి చెందిన వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు సాగి సునీల్ కుమార్ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురై గాజువాక ప్రాంతంలో ఉన్న ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సునీల్ ను నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి పరామర్శించారు,ఈ సందర్భంగా దేవన్ రెడ్డి క్షతగాత్రుడి కుటుంబ సభ్యులతో



మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త కష్ట నష్ట దుంఖ బాధల్లో వైయస్సార్సీపీ నాయకునిగా,ఈ ప్రాంత వాసిగా నిత్యం అండగా ఉంటానని హామీనిచ్చారు,అంతేకాకుండా ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా నేను ముందుండి వాళ్ళు ఎదుర్కొంటున్న కష్టాల్ని సమస్యల్ని పరిష్కరిస్తానని పార్టీ శ్రేణులకు భరోసానిచ్చారు,ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి దుగ్గపు దాలప్పలు,వైయస్సార్సీపీ బీసీ సెల్ వార్డు అధ్యక్షులు ముద్దపు మురళీమోహన్,నెల్లూరు శ్రీను,కింతల బాబురావు,సుబ్బయ్య,ఇందుపల్లి అప్పారావు,కనకరాజు,వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సదుపాయాలు యధావిధిగా కొనసాగించాలని విశాఖ ఉక్కు విశ్రాంతి ఉద్యోగులు ధర్నా



**గాజువాక, (నివాస్ న్యూస్ ) ఫిబ్రవరి 21**

ప్రపంచ ప్రఖ్యాతిఖాంచిన నవరత్న హెూదా కలిగి అనేక ఒడిదుడుకులను అధిగమిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉక్కుని సరఫరా చేయటములో ప్రప్రథమ స్థానం సంపాదించిన రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకుంది. అటువంటి ఉన్నతమైన స్థానానికి కారకులైన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కర్మాగారంలో దాదాపుగా 30 నుంచి 35 సంవత్సరాలు ఉద్యోగ కర్తవ్యాలను శక్తి వంచన లేకుండా అహర్నిశలు శ్రమించి కర్మాగారం పురోభివృద్ధికి శక్తిసామర్థ్యాలను ధారబోసి పదవి విరమణ పొందిన విశ్రాంతి ఉద్యోగులకు ప్రస్తుతం మెడికల్ ట్రీట్మెంట్ కు భార్య,భర్తలు ఇద్దరకు రూ 2600 చెల్లిస్తే సంవత్సరానికి ఇద్దరికీ ఆరు లక్షల (6,00,000) వరకు మెడికల్ సదుపాయం వినియోగించుకునే వెసులుబాటు పొందేవారని కానీ యాజమాన్యం ఇప్పుడున్న రూ 2600 స్థానంలో రూ 16,000 చెల్లించాలని నిరంకుశంగా రాష్ట్రీయ ఇస్పాత్ నిగామి లిమిటెడ్ ఆర్ ఐ ఎన్ ఎల్ యాజమాన్యం చెప్పడం విశ్రాంతి ఉద్యోగులను మానసిక ఒత్తిడికి గురి చేస్తుందని, ఆర్ ఐ ఎన్ ఎల్ యాజమాన్యం మెడికల్ సదుపాయం సమకూర్చడంలో



కఠినమైన షరతులు విధించడం చాలా బాధాకరమైన విషయమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనుసన్నానాల్లో ఉక్కు యాజమాన్యం వ్యవహరించే శైలి అంతు చిక్కని వ్యవహారంగా చరిత్రలో నిలిచిపోతుందని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ రిటైర్డ్ ఉద్యోగులు న్యాయపరమైన మెడికల్ సదుపాయం సమకూర్చడంలో విశాఖ ఉక్కు యాజమాన్యం ద్వంద వైఖరి ఆవలంబించడం దుర్మార్గమైన చర్యలని ఆవేదన వ్యక్తం చేశారు.ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా విధులు నిర్వహించి కర్మాకార పురోభివృద్ధికి కారకులైన కార్మికులపై వివక్షత చూపించటం అన్యాయమని న్యాయమైన వైద్య సదుపాయం యధా విధిగా కొనసాగించాలని విశాఖ స్టీల్ ప్లాంట్ అడ్మిన్ బిల్డింగ్ వద్ద ఉక్కు విశ్రాంతి ఉద్యోగులు ధర్నా నిర్వహించారు.

# వామపక్ష భావజాలం వ్యాప్తే రెడ్ బుక్ డే సార్ధకత: సీపీఐ(ఎం) నాయకులు పుల్లయ్య

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అశ్వారావుపేట : ప్రపంచ వ్యాప్తంగా వామపక్ష భావజాలం వ్యాప్తి చేయడం,బూర్జుభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య పునరుద్ఘాటించారు. పార్టీ మండల కమిటీ ఆద్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయం సుందరయ్య భవన్ లో సీనియర్ నాయకులు గడ్డం సత్యనారాయణ అద్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఇందులోనే రెడ్ బుక్ డే పై స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పుల్లయ్య మాట్లాడుతూ రెడ్ బుక్స్ డే అనేది లెఫ్ట్ వింగ్ పుస్తకాలను,వాటి రచయితలను మరియు అవి ముందుకు నడిపించిన ప్రజా ఉద్యమాలను గుర్తు చేస్తుంది అన్నారు. కార్ల్ మార్క్స్ మరియు ఫ్రెడరిక్ ఎంగెల్స్ 1848 ఫిబ్రవరి 21 న ది కమ్యూనిస్ట్ మానిఫెస్టోను ప్రచురించారు అని తెలిపారు. అయితే ఈ రోజు కేవలం మానిఫెస్టో ప్రచురణ వేడుక మాత్రమే కాక ప్రపంచవ్యాప్తంగా పాలక,బూర్జువా పక్షాల నుండి దాడులను ఎదుర్కొంటున్న సహచరులతో సంఘీభావంగా నిలబడే సమయం ఆసన్నమైందని ప్రకటించారు. ఫిబ్రవరి 21, 2020న, దక్షిణ కొరియా నుండి వెనిజులా వరకు ముప్పై వేలకు పైగా ప్రజలు తమ సొంత భాషలలో మానిఫెస్టోను బహిరంగంగా చదివే కార్యక్రమంలో పాల్గొన్నారు అని తెలిపారు. కార్ల్ మార్క్స్ మరియు ఫ్రెడరిక్ ఎంగెల్స్ కమ్యూనిస్ట్ మానిఫెస్టోను ప్రచురించిన 177 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని,ఫిబ్రవరి 21, 2025న రెడ్ బుక్స్ దినోత్సవం గా నిర్వహించు కుంటున్నాం అని అన్నారు.ఇది కమ్యూనిస్ట్ మానిఫెస్టో యొక్క అంతర్జాతీయ వేడుక మరియు జ్ఞాపకార్థం మరియు గత,వర్తమాన మరియు భవిష్యత్తు ప్రజల ఉద్యమాలపై అది చూపిన విముక్తి ప్రభావానికి నాంది పలకాలని కాంక్షించే ఆరు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బి.చిరంజీవి,మండల కార్యదర్శి సోడెం ప్రసాదరావు,మండల కార్యదర్శి వర్గం సభ్యులు ముళ్ళగిరి గంగరాజు,తగరం నిర్మల,మడిపల్లి వెంకటేశ్వరరావు,మండల కమిటీ సభ్యులు సీతారామయ్య,నారం అప్పారావు,మురళీ లు పాల్గొన్నారు.

# మూలగుంటపాడు చైతన్య స్కూలు ,టంగుటూరు జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఘటనలపై చర్యలు తీసుకోండి

## పిల్లల ప్రాణాలు కాపాడండి. చదువు కోసం పంపిస్తే. వెట్టిచాకి చేయించుకుంటారా. గురుకుల ఘటనపై విచారణకు ఆదేశించిన మంత్రి డాక్టర్ స్వామి. చైతన్య స్కూల్ విషయం పై విచారణ జరుగుతుందా.ప్రకాశం జిల్లా కలెక్టర్ పసిపిల్లల ప్రాణాలు కాపాడండి.





సింగరాయకొండ **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఫిబ్రవరి 21. అక్షరం నేర్చుకో నీ తలరాత మార్చుకో పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని తల్లిదండ్రులు ఆ బిడ్డల పై ఎన్నో ఆశలు పెట్టుకుంటారు అవి కాస్త తమ పిల్లల ఇంటి వద్ద వరకే వర్తిస్తాయి అని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు ఇంటి నుంచి పిల్లలు స్కూల్ కి వెళుతుంటే మా పిల్లవాడు స్కూల్లో అధ్యాపకుల ద్వారా విద్యాభ్యాసం నేర్చుకుంటున్నాడని తల్లిదండ్రులు ఆనంద పడుతుంటారు. కానీ కడుపులో కత్తులు. పైకి పొత్తులు అన్నట్లుగా తయారయింది చైతన్య స్కూల్లో ఈనెల 14వ తేదీన పదవ తరగతి చదువుతున్న ఇద్దరి విద్యార్థుల మధ్య మాట పెరిగి అది కాస్త చిలికి చిలికి గాలి వాన లాగా మారి ఒకరిపై ఒకరు దాడి చేయడంతో పదో తరగతి చదువుతున్న ఒక విద్యార్థి తలకి బలమైన గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం కార్పోరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు ఆ తల్లిదండ్రులు ఆ బిడ్డ రోదన కళ్ళారా చూసిన వారు కంటతడి పెట్టడం చుట్టుపక్కల ప్రజలు వారిని చూసి కంటతడి పెట్టని వారు లేరు తరగతి గదిలో ఏమి జరుగుతుంది పిల్లలు చదువు పట్ల శ్రద్ధ వహిస్తున్నారా లేదా ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటున్నారా అనే పలు విషయాలపై మూలగుంటపాడు చైతన్య స్కూల్లో పర్యవేక్షణ పూర్తిస్థాయిలో లోపించింది అనడానికి నిదర్శనం ఇదే కారణం. పర్యవేక్షణ లోపించిన సిబ్బంది విద్యార్థులకి విద్యా బోధన నేర్పించడంలో ఎలాంటి శ్రద్ధ వహిస్తారు అన్న ప్రశ్నలు కూడా పలు అనుమానాలకు తావిస్తున్నాయని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు చైతన్య స్కూల్ సిబ్బంది నిర్లక్ష్యమా యాజమాన్యం అలసత్యమా అన్న విషయం పై ప్రజల్లో తల్లిదండ్రులు పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయని పలువురు విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు స్కూల్లో పర్యవేక్షణ లోపించడమే ఇందుకు నిదర్శనమని పలు రాజకీయ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు ఈ విషయం మండలంలోని కాకుండా జిల్లా వ్యాప్తంగా విద్యా శాఖతోపాటు అన్ని శాఖల్లో పెద్ద చర్చనీయాం సమంగా మారింది ఇప్పటివరకు అనగా ఈరోజు వరకు చైతన్య స్కూల్లో ఇద్దరు విద్యార్థులు మధ్య జరిగిన వివాదం పై ఎలాంటి చర్యలు తీసుకున్నారు అన్న విషయం కూడా పలు అనుమానాలకు భావిస్తున్నాయి మా బిడ్డలకు ఏ క్షణాన ఎటువైపు నుంచి ప్రమాదం పొంచి ఉందని పలువురి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పై విషయంపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మరియు సచివాలయం వాలంటరీ మంత్రివర్యులు డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి అదేవిధంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ వెంటనే చైతన్య స్కూల్లో జరిగిన ఘటనపై విచారణ చేయించాలని ఇటు పలు రాజకీయ పార్టీ నాయకులతో పాటు పలువురి విద్యార్థుల తల్లిదండ్రులు విన్నపించుకుంటున్నారు. జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో. ప్రకాశం జిల్లా టంగుటూరు పట్టణంలోని స్థానిక రైల్వే గేటు తూర్పు భాగాన జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల లో గురువారం నాడు ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థి పై వేడి పాలు పడి గాయాలు పాలు కావటం చర్చనీయాంశముగా మారింది వంట గదిలో ఉన్న వేడి పాలు విద్యార్థి పై ఎలా పడ్డాయి ఎందుకు శరీరం మచ్చలు మచ్చలుగా కాలిపోవడానికి కారణం ఏమిటి అసలు వంట జరిగి ఆ పిల్లవాడికి ఎలాంటి సంబంధం ఉంది ఇక్కడ సిబ్బంది వార్డెన్ ప్రిన్సిపాల్ పసిపిల్లల చేత వంటగది వద్ద పంట పనులు చేయిస్తున్నారా అలా చేయించడం నేరం కాదా నాలుగు అక్షరాలు నేర్చుకుని తల రాతలు మార్చుకుందామని పసిపిల్లల తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు కానీ వారి ఆశలు ఇలాంటి ఘటన లు పట్ల తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనాప్పటికీ పై రెండు స్కూల్ లపై మంత్రి డాక్టర్ స్వామి ప్రకాశం జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు విన్నపించుకుంటున్నారు

# మహిళలకు సబ్సిడీతో బ్యాంకు రుణాలు

సంతకవిటి (విజయనగరం) **నివాస్ న్యూస్ ప్రతినిధి**(గ్రామ సంఘానికి రెండు చొప్పున పిఎంఈజీపి పథకం క్రింద లబ్దిదారులను గుర్తించి బ్యాంక్ అనుసంధానంతో 35 శాతం సబ్సిడీ తో రుణాలు అందించాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏ. చిరంజీవి అన్నారు. శుక్రవారం సంతకవిటిలో మండల సమాఖ్యా సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. హెూమ్ కంపోస్ట్ పిట్, కిచెన్ గార్డెన్స్ పై అవగాహన కల్పిస్తూ మండలం లో ఉన్న 17,129 మంది సభ్యులకు గాను 5,814 మంది సభ్యులతో హెూమ్ కంపోస్ట్ పిట్స్, కిచెన్ గార్డెన్స్ తయారు చేయించాలని, వారి వివరాలు విఓఏ కు ఇచ్చిన ఐహెచ్ హెచ్ సీపి యాప్ లో సర్వే పూర్తి చేయాలన్నారు. ఫైనాన్స్ ఏపిఎం కే. హేమలత మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ కు సంబంధించి చిన్న చిన్న యూనిట్ లు స్థాపించుటకు సీడ్ కాపిటల్ క్రింది ఒక్కొక్కరికి రూ.40 వేలు చొప్పున, మండలంలో 90 యూనిట్ లు ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలన్నారు. మండలంలో 230 మందికి రూ.లక్ష నుండి రూ.5 లక్షల లోపు విమెన్ లేడ్ ఎంటర్ ప్రైజెస్ పథకంలో భాగంగా బ్యాంకుల నుండి వ్యక్తిగత రుణాలు అందించి జీవనోపాధి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అర్హత గల సంఘాలు అన్నిటికి బ్యాంకు లింకేజి రుణాలతో పాటు బ్యాంకర్స్ తో మాట్లాడి వారు పొదుపు చేసిన మొత్తంను విత్ డ్రాలు చేయించి , అంతర్గత రుణాలు క్రింద మొబైల్ బుక్ కీపింగ్ లో నమోదు చేయాలని తెలిపారు. స్త్రీ నిధి, సీఐఎఫ్, ఉన్నతి రుణాలు వంద శాతం వసూలు చేయాలని కోరారు. ఎన్ఆర్ఎల్ఎం వారు ప్రవేశపెట్టిన లోకోస్ యాప్ లో పెండింగ్ లో ఉన్న సంఘాలు, సభ్యుల ప్రొఫైల్స్ పొందుపరచాలన్నారు. పంచాయతీ స్థాయిలో విపిఆర్పి ప్రణాళికలు తయారు చేసి పంచాయతీలో జరిగే గ్రామ సభల ఆమోదంతో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక లో అనుసంధానం చేయాలని తెలిపారు. పి ఎల్ డి ఎస్ క్రింద సంఘానికి ఇద్దరు చొప్పున ఎంపిక చేసిన వారి యొక్క ఆదాయం, ఖర్చులు వివరాలను అజీవిక రిజిస్టర్ లో ప్రతి మూడు నెలలకు ఒకసారి వివోఏఎస్ లో నమోదు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని వివరించారు. సొంత ఇల్లు ఉండి నెలకు రూ.850 లకు మించి విద్యుత్ బిల్లు వచ్చిన వారికి పిఎం సూర్య ఘర్ పథకం రాయితీ పై సోలార్ ఏర్పాటు చేసుకొనుటకు ఆసక్తి ఉన్న సభ్యుల వివరాలు సేకరించాలని తెలిపారు. మార్చి 15 వ తేది నాటికి ఈ లక్ష్యాలను పూర్తి చేయని సిబ్బంది పై చర్యలకు సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్త్రీ నిధి మేనేజర్ వి. సుధాకర్, ఏపీఎం దధికుమార్ గ్రామ సంఘం అధ్యక్షులు, ప్రకృతి వ్యవసాయం ప్రతినిధులు పద్మ, అప్పలనాయుడు, వెంకటరావు, పాల్గొన్నారు.




# రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి

కడప **నివాస్ న్యూస్ ప్రతినిధి** సమాజ అభివృద్ధికి రైతుల సంక్షేమమే ప్రాధాన్యతగా తీసుకుని, వారికి మౌలిక సదుపాయాలు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడి పోరాటం సాగిస్తుందని హెచ్చరించారు. శుక్రవారం మీడియాతో విజయ జ్యోతి మాట్లాడారు. కడప పార్లమెంట్ పరిధిలోని బద్వేల్, మైదుకూరు, ప్రొద్దుటూరు, పులివెందుల, కడప, కమలాపురం, జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గాలలో వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారం, పశువులకు మేత అందుబాటులోకి తేవడం, అలాగే రైతులకు లబ్ధి చేకూర్చే పలు ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగ ప్రగతికి కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోంది అన్నారు. ముఖ్యంగా రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, వ్యవసాయ రంగాభివృద్ధికి ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి అన్నారు. పర్ డ్రాప్ మోర్ క్రాఫ్ హార్టికల్చర్ ఆధారిత సూక్ష్మ సాగునీటి వ్యవస్థను ఆటోమేషన్ ద్వారా అమలు చేయాలి అని కోరారు. మట్టి ఆరోగ్య కార్డు పథకం రైతులకు మట్టిలో పోషకాలు మెరుగుపరిచే వివరాలను అందించాలి అన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి రైతులకు ఆర్థిక సహాయం కల్పించే విధంగా పథకాన్ని నిర్వాహించాలి అన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ మాన్ధన్ యోజన రైతులకు పింఛన్ లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలి అని కోరారు. ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన: వ్యవసాయ రంగ అభివృద్ధికి ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి అన్నారు. జాతీయ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ - ఆయిల్సీడ్స్ నూనె గింజల సాగును ప్రోత్సహించాలి అని కోరారు. ఈ పథకాల అమలుతో ఎస్సీ, ఎస్టీ రైతులు, చిన్న రైతులు, పేద రైతుల సంక్షేమం మరింత బలపడుతుందని కాంగ్రెస్ పార్టీ అభిప్రాయపడుతోంది అన్నారు.




## క్షేత్ర పర్యటనలు చేసి నగరాభివృద్ధికి సహకరించండి : కమీషనర్ నల్లనయ్య

విజయనగరం :**నివాస్ న్యూస్ ప్రతినిధి** ప్రతిరోజు క్షేత్ర పర్యటనలు చేస్తూ నగర క్రమబద్ధీకరణకు కృషి చేయాలని ప్రణాళిక కార్యదర్శులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సచివాలయాల పరిధిలో ప్రతిరోజు క్షేత్రస్థాయి పర్యటనలు చేయడం ద్వారా స్థానిక సమస్యలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. రహదారులపై భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్తాచెదారాలను వేయకుండా నియంత్రించాలన్నారు. ఈ నెలాఖరులోగా ప్రకటన పన్నులను వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారు. అలాగే గోడలపైన ప్రకటన రాతలను నిరోధించాలన్నారు. ప్రతి ఇంటి గేటుకి ఏర్పాటు చేస్తున్న వివిధ రకాల ప్రకటన బోర్డులను వెంటనే తొలగించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. తరుచూ బోర్డులను గేట్లకు అమర్చుతున్న సదరు సంస్థలకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఎక్కడా పోస్టర్లు అతికించకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు.

# ఎయిర్ పోర్టు భూములను పరిశీలించడం సంతోషంగా ఉంది



కావలి **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఎయిర్పోర్టు కార్యకలాపాలు మొదలుపెట్టాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం శుభ పరిణామం అని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు జిల్లా దగదర్తి మండలం దామవరంలో ఎయిర్‌పోర్టు భూములను అధికారులతో కలిసి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్య సభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డితోకలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో మనం భాగస్వామిగా వుండడంతో అనేక పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి పనులు మొదలవుతున్నాయని చెప్పారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు దగదర్తికి ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా బృందాన్ని పరిశీలనకు పంపడం, ఎయిర్‌పోర్టు కార్యకలాపాలు వెంటనే మొదలుపెట్టాలని ఆదేశాలు ఇవ్వడం శుభపరిణామంగా చెప్పారు. ఇది ప్రారంభం అని ఇక ఆగదని ఎంపీ అన్నారు. నెల్లూరుజిల్లాలో బిపిసిఎల్, ఇండోసోల్ వంటి పెద్దపెద్ద పరిశ్రమలు ఏర్పాటుకానున్నాయని, మరిన్ని పరిశ్రమలు కూడా ముందుకొస్తున్నాయని, గ్రామస్థులకు ఇబ్బందులు లేకుండా పర్యావరణ నిబంధనలను మేరకు అనుమతులు ఇచ్చేలా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి ఎంతో కష్టపడుతున్నారని చెప్పారు. కేంద్రంలోని మంత్రులను కలుస్తూ నిధుల మంజూరుకు సీఎం, డిప్యూటీ సీఎం కృషిచేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల ఢల్లీకి వెళ్లిన సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంలు కేంద్ర జల్‌శక్తి మంత్రిని కలిసి జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయి కనెక్షన్లు మంజూరుకు, పోలవరం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు. మన కూటమి ప్రభుత్వం ఎన్‌డిఏలో కీలకంగా వుండడంతోనే ఎయిర్‌పోర్టు పనులు ఇంత స్పీడ్‌గా మొదలవుతున్నాయని ఎంపీ చెప్పారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరే సమయం ఆసన్నమైందని రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు. అన్నారు. దగదర్తి ఎయిర్పోర్ట్ ఏర్పాటుతో పారిశ్రామిక రంగానికి నెల్లూరు జిల్లా ఒక దిక్సూచిలా మరనుందన్నారు. 2019 జనవరి 6న సీఎం హెూదాలో చంద్రబాబు విమానాశ్రయం ఏర్పాటుకు భూమి పూజ చేశారని, ఆ సమయంలో తాను కావలి ఇన్చార్జిగా పనిచేస్తున్నట్లు చెప్పారు. మళ్లీ ఇప్పుడు తాను ఎంపీగా ఉన్న సమయంలో విమానాశ్రయం పనులు ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సుమారు రెండేళ్లలోనే ఈ పనులన్నీ కూడా పూర్తయి విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని ఆయన చెప్పారు. రైతులందరూ కూడా తమ బిడ్డల భవిష్యత్తు కోసం భూములను ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని, ఎవరికి ఇబ్బందులు లేకుండా నష్టపరిహారం చెల్లించేందుకు కలెక్టర్ చర్యలు చేపట్టినట్లు ఎంపీ చెప్పారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దగదర్తిలో విమానాశ్రయం ఏర్పాటుతో భారతదేశ పటంలో నెల్లూరు జిల్లా తలమానికంగా నిలవనుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి అన్నారు. 2019లో దగదర్తి విమానాశ్రయం ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భూమిపూజ చేశారని, గత ప్రభుత్వం పూర్తిగా విమానాశ్రయాన్ని నిర్లక్ష్యం చేయడంతో పనులు నిలిచిపోయాయన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు ప్రత్యేక కృషి, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు చొరవతో మళ్లీ ఎయిర్‌పోర్టు మొదలయ్యాయని చెప్పారు. రామాయపట్నం పోర్టు, కృష్ణపోర్టుకు అనుసంధానంగా దగదర్తిలో ఎయిర్‌పోర్టు నిర్మించాలని, జిల్లాలో పారిశ్రామి ప్రగతి సాధించాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు చర్యలు చేపట్టారని చెప్పారు. డిపిఆర్‌లు తయారుచేసి 96 కోట్ల నిధుల విడుదలకు కూడా సీఎం ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. రైతులందరూ కూడా తమ బిడ్డల భవిష్యత్, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ భూములను ఇచ్చేందుకు సిద్ధంగా వున్నారని చెప్పారు. ఎయిరిండియా అధికారులు టెండర్లు, డిపిఆర్ మొదల్కైన ప్రక్రియలను పూర్తి చేయాలని కోరారు. అన్ని పనులు పూర్తయితే త్వరలోనే కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు, సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ దగదర్తి లో విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రక్రియ మొదలుపెట్టినట్లు చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటు పరిశీలనకు ఢల్లీ నుంచి విచ్చేసిన కేంద్ర బృందానికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటుకు ఎంపీ గారు ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. మొత్తం 1400 ఎకరాల భూములు అవసరం కాగా, ఇప్పటికే 700 ఎకరాల భూసేకరణ పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన భూసేకరణ ప్రక్రియను కూడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నష్టపరిహారం చెల్లించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. విమానాశ్రయం ఏర్పాటుకు రైతులందరూ కూడా సహకరించి జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డిల్లీ అధికారులు మల్లికా జయరాజ్ తివారీ. సీజేంద్ర కుమార్ రెడ్డి సుజీన్ రాజు. పాల్గొన్నారు.

## రెంటచింతలలోని ఓ పాఠశాలలో పట్టభద్రులైన ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి...

రెంటచింతల**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఫిబ్రవరి 27 న నిర్వహిస్తున్న గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను ఓటువేసి గెలిపించుకుందామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రెంటచింతలలోని వివిధ పాఠశాలను ఆయన సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమై మాట్లాడారు. మండలంలో మొత్తం 833 మంది పట్టభద్రులైన ఉపాధ్యాయులకు ఓటు హక్కు ఉందని వారందరూ మంచి వ్యక్తి కూటమి అభ్యర్థి ఆలపాటికి మద్దతుగా ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సీహెచ్ అబ్బిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్రెడ్డి, పీహెచ్సీ మాజీ చైర్మన్ బి. రామకృష్ణ, పార్టీ నాయకులు గోగుల వెంకటరామిరెడ్డి, మూలి రాజారెడ్డి, మున్నా ప్రభురాజు, మందలపు హనిమిరెడ్డి, నల్లబిరుదు నర్సింహారావు, మర్రి రాజు కుమార్, అల్లం బ్రహ్మారెడ్డి, నీలం మల్లయ్య, మామిడి సామ్యేలు తదితరులున్నారు.



## సత్రశాల ముమ్మరంగా మహాశివరాత్రి ఏర్పాట్లు...

**నివాస్ న్యూస్ ప్రతినిధి** రెంటచింతల (ఫిబ్రవరి 21 ) ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న సత్రశాల శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లి ఖార్జునస్వామి దేవస్థానం నందు ఫిబ్రవరి 28 న జరగనున్న మహా శివరాత్రి వేడుకలకు సంబంధించిన పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు దేవస్థానం ఎండోమెంట్ ఈఓ గాదె రామిరెడ్డి శుక్రవారం తెలిపారు. అతిపురాతనమైన శైవక్షేత్రంగా ప్రసిద్ధిచెందిన సత్రశాల శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి దేవస్థానంనకు రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. శివరాత్రి సందర్భంగా తరలి వచ్చే లక్షలాదిమంది భక్తులకు ఏలాంటి ఇబ్బందులు పడకుండా స్వామివారి ధర్శనం చేసుకునేవిధంగా బారికేట్లు, మంచినీటి సదుపాయం, పార్కింగ్, మహిళలు స్నానాలుచేసేందుకు కృష్ణానది వద్ద వసతితో పాటు జల్లుస్నానం చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దేవస్థానం నందు విద్యుత్ కు ఎలాంటి అంతరాయం లేకుండా ఉండటానికి అదనపు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. పరాశక్తి సిమెంట్ ప్యాక్టరీ యాజమాన్యం, ఏపి జెన్కో నాగార్జున సాగర్ టైయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు, వివిధ శాఖాధికారుల సహాయ సహకారాలతో మహా శివరాత్రికి తరలివచ్చే భక్తులకు పూర్తి స్థాయిలో మౌళిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. మహా శివరాత్రి రోజు భక్తులకు సేవ చేయడానికి మంచి మనస్సుతో యువతియువకులు వాలంటీర్లుగా విధులు నిర్వహించడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. ఆశక్తి కలిగిన వారు 9949646208, 7780134888 సెల్ నంబర్లను సంప్రధించాలన్నారు.



# పరీక్షల సమయంలో ఎలా చదవాలి. డాక్టర్. ఆర్. శ్రీనివాస్

## ప్రభుత్వ వైద్యాధికారి మరియు సైకాలజిస్ట్ , ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ సూచనలు



నివాస్ న్యూస్ ప్రతినిధి బెల్లంకొండ పరీక్షలు వస్తున్నాయి అంటేనే టెన్షన్, అటు విద్యార్థులలోను ఇటు తల్లిదండ్రులలోను.మరీ ముఖ్యంగా బోర్డ్ పరీక్షలైతే ఇక చెప్పక్కరలేదు.టెన్షన్ తగ్గి బాగా చదువుకోవడానికి కొన్ని చిట్కాలు ఇక్కడ తెలియజేస్తున్నాను. విద్యార్థులు ఇక్కడ చెప్పినట్లు చేయడానికి ప్రయత్నం చేయండి.ఇక్కడ నేను ఆరు విషయాలు చెబుతున్నాను. లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి– ప్రణాళిక ప్రకారం చదవాలి సమయపాలన అర్థం చేసుకుని చదవాలి తిండి మరియు నిద్ర కూడా ముఖ్యం లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి పరీక్షలకు చదవడానికి ముందే గోల్ లక్ష్యం సెట్ చేసుకోవడం వల్ల చదవాలని అనిపిస్తుంది. నేను ఈ సబ్జెట్లో ఇన్ని మార్క్స్ తెచ్చుకోవాలి అని ముందే అనుకొని చదవాలి. చదవాలని పట్టుదల పెరుగుతుంది. గోల్ పెట్టుకొని వదిలేయకుండా ఎప్పటికప్పుడు దాన్ని గుర్తుచేసుకుంటూ ఉండాలి. అలా గుర్తు ఉండటానికి ఒక కాగితం పైన గోల్ ని రాసి మీకు కనిపించేట్టు దగ్గరగా ఉంచుకోవాలి.మరచిపోయే అవకాశం ఉండదు. ప్రణాళిక ప్రకారం చదవాలి కొంతమంది స్కూలు కాలేజ స్టార్ట్ మొదటినుండి బాగా చదువుతారు. కొంతమంది మొదటినుండి చదువుని నిర్లక్ష్యం చేస్తారు.తీరా పరీక్షలు మొదలయ్యే సమయానికి గాబరా పడతారు. అలా కాకుండా మొదటినుండి కూడా ఏ రోజుకారోజు చదవడం వల్ల పరీక్షల సమయంలో టెన్షన్.ప్లాన్ ప్రకారం చదవాలి కదా అని ఒక రోజులో మొత్తం చదవడానికి ప్రయత్నం చేయకూడదు.ఏ రోజు ఏ సబ్జెట్ చదవాలి, ఏ పాఠాలు చదవాలి అని అనుకుని చదవాలి.ఏ రోజులో ఏమి పూర్తిచేయాలి అనేది కూడా ప్లాన్ చేసుకోవాలి. ఆ రోజులో ఏమి పూర్తిచేసాను అని గుర్తుపెట్టుకోవడానికి పూర్తి చేసిన వాటిని ఒక దగ్గర రాసిపెట్టుకోవాలి.అలా రాసి పెట్టుకోవడం వల్ల చివరికి గాబరా కన్ఫ్యూజన్ ఉండదు. సమయపాలన కొంత మంది విద్యార్థులు ప్లాన్ ప్రకారం బాగానే చదువుతారు. అయితే ఏది ఎప్పుడు చదివారో సరిగ్గా గుర్తు ఉండదు.దానికర్థం వాళ్ళు సరిగ్గ టైం టేబుల్ వేసుకోలేదని.అయితే చదువుకునే గంటలో ఏ సబ్జెక్ట్ అలాగే ఆ సుబ్జెక్ట్ లో ఎన్ని ప్రశ్నలు పూర్తిచేయాలి అని అనుకుని చదవడం వల్ల సమయం వృథా అవ్వదు.రాత్రంతా మేల్కొని చదవడంకన్నా సమయపాలన మేలు కదా రాత్రి ఎంతవరకు చదవాలి అనేది ఎవరెవరి వ్యక్తిగతం. ఎందుకంటే కొంతమంది రాత్రి చదివితే బాగా చదువుతాను అంటారు,కొంతమందికైతే పొద్దున నాలుగున్నర గంటలకి 4:30 కి చదివే అలవాటు ఉంటుంది. బ్రహ్మీ ముహూర్తం నిద్ర లేసి కండ్లు చల్లటి నీటితో కడుక్కుని చదవడం వల్ల బాగా గుర్తుంటుందిఎవరెవరి .అనుకూలం అది.కానీ సమయపాలన ముఖ్యం. ఒక గంటలో ఒక సబ్జెక్ట్ చదవాలని అనుకున్నారు.అయితే ఆ గంటలో ఎన్ని పెద్ద ప్రశ్నలు ఎన్ని చిన్న ప్రశ్నలు చదవాలో అనుకుని పూర్తి చేయడానికి ప్రయత్నం చేయాలి.ఒక పెద్ద ప్రశ్న పది నిముషాల్లో పూర్తి చేయాలి అని టార్గెట్ పెట్టుకుని కూడా పూర్తిచేయొచ్చు.ఇలా ఒక్కొక్క ప్రశ్నకు టైం ఫిక్స్ చేసుకుని చదవడం వల్ల గాబరా లేకుండా ఉంటుంది. చదివేది అర్థం చేసుకుని చదవాలి పుస్తకాలు ముందేసుకుని ఊరికే కంఠాపాఠం చేసేదానికన్నా చదివేది అర్థంచేసుకుని చదవడం వల్ల బాగా గుర్తు ఉంటుంది.చదివేటప్పుడు చదువుతున్న కాన్సెప్ట్ ఒక బొమ్మలాగా మనసులో వేసుకోవాలి.ఏ పాయింట్ తర్వాత ఏది వస్తుంది అనేది బాగా గుర్తు ఉంటుంది. మూడు ఆరులు పద్ధతి పాటించవలెను, ఒకటి రీడ్ చదువుట, రెండవది రీ కలెక్టింగ్ తిరిగి మననం చేసుకుంటా, మూడవది తిరిగి వ్రాయుట చేయవలెను చదివేటప్పుడు జవాబుల్లో ముఖ్యమైన పాయింట్స్ వాటిని ఒక దగ్గర నోట్ చేసుకోవడం మంచిది. రివిజన్ అప్పుడు ఉపాయోగపడతాయి. చదివిన జవాబుని అర్థం చేసుకుని పుస్తకం మూసేసి సొంత పదాల్లో చెప్పడానికి ప్రయత్నం చేయండి. చదివింది అయ్యాక వదిలేయకుండా మొత్తం రాయాలి.రాయడం వల్ల జవాబు బాగా గుర్తు ఉంటుంది. మీరు చదివిన అంశాన్ని ఒకసారి వ్రాయవలెను, మీకు చదివిన అంశాన్ని ఇతరులకు చెప్పడం వలన బాగా గుర్తుంటుంది

భయపడద్దు–పరీక్షలకు చదవడానికి కూర్చున్నప్పుడే డౌట్స్ బాగా వస్తాయి. టీచర్స్ ని అడిగి డౌట్స్ క్లియర్ చేసుకోవాలి.కొంతమంది విద్యార్థులు భయపడి అలాగే ఉండిపోతారు.ఇది సరైనది కాదు.అడగడానికి ముందుకు రారు. చివరికి నష్టపోతారు.ఏదైన సబ్జెక్ట్ లో డౌట్ వస్తే మొదట మీరు ప్రయత్నం చేయండి, చేతకాకపోతే అప్పుడు టీచర్ ని అడగండి.నిద్ర తిండి కూడా ముఖ్యం పరీక్షల సమయంలో ఆరేడు గంటలు లు తప్పకుండా నిద్రపోవాలి, చదువుకోవాలి .పరీక్షల సమయంలో కూడా ఆరు ఏడు నిద్ర ఉండేట్టు చూసుకోవాలి.నిద్ర మేల్కొని చదివితే తీరా పరీక్షముందు ఆరోగ్యం మీద ప్రభావం చూపుతుంది. తిండి విషయంలో కూడా తగుజాగ్రత్తలు సాధ్యమైనంతవరకు సాత్వికాహారం తీసుకొనవలెను సీజన్లో లభించే ఫ్రూట్స్ కూడా తీసుకోవలెను తీసుకోవాలి. సమయానికి తిని బాగా చదువుకోవాలి మీ డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ వైద్యాధికారి సైకాలజిస్ట్ మరియు ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్

# శ్రీ శ్రీ కళావేదిక సాహిత్య కార్యక్రమాల షెడ్యూల్ విడుదల చేసిన చైర్మన్ కత్తిమండ ప్రతాప్..



సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 21: నిరంతర సాహిత్య, సాంస్కృతిక సేవలో ముందడుగులో ఉన్న అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించే సాహిత్య కార్యక్రమాల షెడ్యూల్ క్యాలెండర్ ను సంస్థ అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ శుక్రవారం విడుదల చేసారు.ఈ సందర్భంగా కత్తిమండ ప్రతాప్ మాట్లాడుతూ ఫిబ్రవరి 23 న భద్రాచలంలోని పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజి ఆడిటోరియం నందు 144 వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం, మార్చి నెలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 9న విజయవాడ లోని ఆశిష్ స్టూడియో ఆడిటోరియం నందు మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ రంగాలకు చెందిన పలువురు మహిళలలకు నారీరత్న వుమెన్ ఎక్స్ లెన్స్ అవార్డు ప్రదాన కార్యక్రమం, మార్చి 23 న రాజమహేంద్రవరం ఆనం రోటరీ హాలునందు పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న జీవితం –సాహిత్యంపై జాతీయ స్థాయిలో సాహిత్య సదస్సు, పత్ర సమర్పణ కార్యక్రమం జరగనుందని తెలియచేసారు. అదే విధంగా ఏప్రియల్ 13న అమలాపురంలో జాతీయ స్థాయి ఉగాది కవిసమ్మేళనం, గుడివాడలో కూడా అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రతాప్ తెలిపారు. అదేవిధంగా మాతృభాష పరిరక్షణలో భాగంగా మే నెలలో విజయవాడ వేదికగా రెండు రోజులపాటు అంతర్జాతీయ తెలుగు సాహిత్య మహా సభలు నిర్వహిస్తామన్నారు. సుమారు రెండు వేలమంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారన్నారు. జూన్ నెలలో హైదరాబాద్ లో యువకవులు, కళాకారుల ప్రోత్సాహం కోసం జాతీయ యూత్ ఫెస్ట్ పేరుతో యువజన కళాఉత్సవాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జూన్ చివరి వారంలో విశాఖపట్టణం లో జాతీయ స్థాయిలో శతాధిక కవి సమ్మేళనం, జూలై నెలలో మలేషియా దేశంలో ఇండో మలేషియా అంతర్జాతీయ సాహిత్య సదస్సు జరగనుందని తెలిపారు. జూలై నెల 20 వ తేదీన కర్ణాటక రాష్ట్రం మైసూరులో కన్నడ తెలుగు ద్విభాషా సాహిత్య సదస్సు మరియు కవిసమ్మేలనం నిర్వహిస్తామన్నారు. ఆగష్టు నెలలో 16 వ తేదీన పల్నాడు జిల్లా నరసరావు పేటలో జాతీయ శతాధిక కవిసమ్మేళనం, అదే నెలలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా అమలాపురంలో ఆగష్టు 30న తెలుగు సాహిత్య సదస్సు తెలుగు భాషా సంబరాలు, కవి సమ్మేళనం కార్యక్రమం ఇరవై నాలుగు గంటలపాటు నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమం పలు వరల్డ్ రికార్డుల్లో నమోదు అవుతుంది అని ప్రతాప్ తెలిపారు. అదే విధంగా సెప్టెంబర్ నెలలో కాకినాడ జిల్లాలోజాతీయ శతాధిక కవి సమ్మేళనంను, ఏలూరు జిల్లా కొయ్యలగుడెంలో జానపద సాంస్కృతిక సంబరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పార్వతీపురంలో కూడా సాహిత్య సాంస్కృతిక సంబరాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. అక్టోబర్ నెలలో 48 గంటల పాటు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు కార్యక్రమం నమోదులో భాగంగా ప్రపంచ కళా సాహిత్య జాతర నిర్వహించానున్నమన్నారు.ఈ కార్యక్రమం గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డులో నమోదుకానున్నట్లు తెలిపారు. నవంబర్ నెల లో ప్రకాశం జిల్లా కందుకూరులో సహస్ర కవిసమ్మేళనం 24 గంటల పాటు నిర్వహిస్తామన్నారు. శ్రీకాకుళం జిల్లా లో జాతీయ స్థాయిలో శతాధిక కవి సమ్మేళనం డిసెంబర్ నెలలో మంచిర్యాల, నవంబర్ లోవరంగల్ జిల్లాలలో జాతీయ స్థాయి సాహిత్య కార్యక్రమాలు, కవి సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు ప్రతాప్ తెలిపారు. ఏ విధమైన ఫీజులేకుండా కవులు, కళాకారులను సత్కరించాలనే ఉద్దేశ్యంతో నిరంతరాయ సాహితీ క్రతువుగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రతాప్ తెలిపారు. కవిత్వాన్ని , సాహిత్యాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ సాహిత్య కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు . ప్రతిభ ఉంది గుర్తింపు లేని కవులు, కళాకారులు, రచయితలను ప్రోత్సహించడమే లక్ష్యంగా శ్రీ శ్రీ కళావేదిక పని చేస్తుంది అన్నారు. కవులందరినీ ఒకే వేదిక మీదకు తీసుకు వచ్చి ప్రతిభకు ప్రోత్సాహం పేరుతో ఉచితంగా సత్కారం అందిస్తూ సాహిత్య సేవ కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలకు ఏ విధమైన రుసుము చెల్లించనవసరం లేదన్నారు. అందరిని జ్ఞాపిక, శాలువా, ప్రశంసాపత్రంతో సత్కరిస్తామన్నారు.

# పింక్ ట్రైలర్ చూశాక ఎంతో బాధపడ్డా: కీర్తి కుల్హారి




పింక్ సినిమాలో తాప్సీ తో కీర్తి కుల్హారి పాత్రకు కూడా సమాన ప్రాధాన్యతే ఉంటుంది. అయితే ఆ సినిమా టైమ్ లో తానెన్నో ఇబ్బందులు పడినట్టు తాజాగా ఓ ఇంటర్వ్యూలో కీర్తి వెల్లడించింది. అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో తాప్సీ పన్ను, కీర్తి కుల్హారి ప్రధాన పాత్రల్లో నటించిన పింక్ సినిమా ఎంత పెద్ద బ్లాక్ బస్టర్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తమకు జరిగిన దారుణానికి న్యాయం కోసం పోరాడే ముగ్గురు అమ్మాయిల కథతో ఈ సినిమా రూపొందింది. అమితాబ్ బచ్చన్ ఈ సినిమాలో లాయర్ గా కనిపించాడు. పింక్ సినిమాలో తాప్సీ తో కీర్తి కుల్హారి పాత్రకు కూడా సమాన ప్రాధాన్యతే ఉంటుంది. అయితే ఆ సినిమా టైమ్ లో తానెన్నో ఇబ్బందులు పడినట్టు తాజాగా ఓ ఇంటర్వ్యూలో కీర్తి వెల్లడించింది. సినిమా షూటింగ్, ప్రమోషన్స్ టైమ్ లో తనకు సరైన గుర్తింపు దక్కలేదని, అమితాబ్ తర్వాత పింక్ సినిమాలో మంచి ఆదరణ అందుకుంది తాప్సీ మాత్రమేనని కీర్తి చెప్పుకొచ్చింది. ఫిల్మ్ ఇండస్ట్రీలో చిన్నా, పెద్దా తేడాల్లేకుండా అందరినీ ఒకేలా ట్రీట్ చేస్తారనుకున్నానని, తాను గతంలో పని చేసిన ఏ సినిమాకూ ఇలాంటి బేధాభిప్రాయాలు చూడలేదని కానీ పింక్ సినిమా షూటింగ్ లో ఇండస్ట్రీలో సిట్యుయేషన్స్ ఎలా ఉంటాయో తెలుసుకోవడంతో పాటూ, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు కీర్తి తెలిపింది. ట్రైలర్ రిలీజయ్యాక అందులో మొత్తం కేవలం అమితాబ్, తాప్సీకు సంబంధించిన సన్నివేశాలే ఉండటం చూసి ఎంతో బాధపడ్డానని, ఆ టైమ్ లో తన బాధను అర్థం చేసుకున్న పింక్ రైటర్ సుజిత్ బాధపడకు, సినిమా అయిపోయాక నీకు రావాల్సిన గుర్తింపు నీకొస్తుందని సర్దిచెప్పారని తెలిపింది. కానీ సినిమా పూర్తయ్యాక ప్రమోషన్స్ విషయంలో కూడా మళ్లీ అదే సమస్యను ఎదుర్కొన్నట్టు కీర్తి చెప్పింది. పింక్ ప్రమోషన్స్ టైమ్ లో అందరూ తాప్సీ నే ఫోకస్ చేసేవాళ్లని, అదంతా పీఆర్ స్ట్రాటజీ అని అర్థం చేసుకోవడానికే తనకు చాలా టైమ్ పట్టిందని చెప్పిన కీర్తి, ఆ సినిమా తర్వాత నుంచి తాను కూడా పీఆర్ గేమ్ పై ఫోకస్ పెట్టినట్టు తెలిపింది. అయితే ఏ చిత్ర పరిశ్రమలోనైనా ఎక్కువ స్టార్ డమ్ ఉన్నవారినే అందరూ గుర్తించడం అనేది కామన్. పింక్ సినిమాకు ముందు తాప్సీ కంటే కీర్తికి ఫేమ్ తక్కువ కాబట్టి అక్కడ తాప్సీ వైపు మీడియా ఫోకస్ మళ్లించింది అంతే.

# ఛత్రపతిగా మహేష్ అయితే అది సంచలనమే!



సూపర్ స్టార్ కృష్ణ బయోపిక్ చేసే అర్హత కేవలం ఆయన తనయుడు మహేష్ కి మాత్రమే ఉంది. కానీ ఆ ఛాన్స్ తీసుకోవడానికి మహేష్ ఎంత మాత్రం సిద్ధంగా లేరు. సూపర్ స్టార్ కృష్ణ బయోపిక్ చేసే అర్హత కేవలం ఆయన తనయుడు మహేష్ కి మాత్రమే ఉంది. కానీ ఆ ఛాన్స్ తీసుకోవడానికి మహేష్ ఎంత మాత్రం సిద్ధంగా లేరు. నాన్న జీవిత చరిత్రలో తాను నటించడం అన్నది జరగని పనిగానే చాలా సందర్భాల్లో చెప్పుకొచ్చారు. నా అభిమానులకు నేను దేవుడినైతే?...నా దేవుడు నాన్న అంటూ ఎన్నో సందర్భాల్లో మనసులో భావాన్ని వ్యక్త పరిచారు మహేష్. మరి తండ్రి బయోపిక్ లో మహేష్ నటిస్తాడా? లేదా? అన్నది తర్వాత సంగతి. అది కాలం డిసైడ్ చేస్తుం ది. కానీ తండ్రి కలను మాత్రం నెరవేర్చాలని బాధ్యత మాత్రం తనయుడిపై ఉందన్నది వాస్తవం. ఛత్రపతి శివాజీ కథలో నటించాలన్నది సూపర్ స్టార్ డ్రీమ్. ఈ విషయాన్ని చాలా సందర్భాల్లో చెప్పారు. అప్పట్లో సింహాసనం హిట్ అయిన తర్వాత ఛత్రపతి సినిమా తీయాలనుకున్నారు. కానీ ఎందుకనో అప్పట్లో సాధ్య పడలేదు. ఆ తర్వాత ఎన్నో సినిమాలు చేసారు గానీ....శివాజీ కథకు మాత్రం పూనుకోలేకపోయారు. చివరికి నెంబర్ వన్, చంద్రహాస్ లాంటి సినిమాల్లో శివాజీ గెటప్ వేసి కాస్త సంతృప్తి పడ్డారు కృష్ణ. అటుపై కృష్ణ వయసు మీద పడటంతో సినిమాల నుంచి రిటైర్ అయ్యారు. కానీ సూపర్ స్టార్ డ్రీమ్ మాత్రం ఇప్పటికీ అలాగే ఉండి పోయింది. మరి అది ఆయనకు కలగానే మిగిలిపోతుందా? తనయుడి రూపంలో తీరుతుందా? అన్నది మహేష్ చేతుల్లోనే ఉంది. ఛత్రపతి శివాజీ కథ చేయడానికి అన్ని అర్హతలు మహేష్ కి ఉన్నాయి. ఆయన చేస్తాను? అని ఎస్ అని చెప్పాలి గానీ.... స్టోరీ రాయడానికి గ్రేట్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ రంగలోకి దిగిపోతారు. ఆయన కాదంటే? కృష్ణ ఆస్థాన రైటర్లు పరుచూరి బ్రదర్స్ సిద్ధంగా ఉన్నారు. ఇటీవల రిలీజ్ అయిన బాలీవుడ్ చిత్రం ఛావా రిలీజ్ అవ్వడంతోనే ఈ అంశం టాలీవుడ్ మీడియాలో చర్చకు దారి తీస్తుంది.

# డాన్ తో నేచురల్ స్టార్ డిసైడ్ అయిపోయాడా?



నేచురల్ స్టార్ నాని ఫుల్ స్వింగ్ లో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం శైలేష్ కొలను దర్శకత్వంలో 'హిట్ –3'లో నటిస్తున్నాడు. ఈ సినిమాని తన సొంత నిర్మాణ సంస్థలో తానే నిర్మిస్తున్నాడు. నేచురల్ స్టార్ నాని ఫుల్ స్వింగ్ లో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం శైలేష్ కొలను దర్శకత్వంలో 'హిట్ –3'లో నటిస్తున్నాడు. ఈ సినిమాని తన సొంత నిర్మాణ సంస్థలో తానే నిర్మిస్తున్నాడు. ఇప్పటికే చిత్రీకరణ ముగింపు దశలో ఉంది. అతి త్వరలోనే షూట్ నుంచి రిలీవ్ అవుతాడు. అటుపై దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల చిత్రాన్ని పట్టాలెక్కి స్తున్నాడు. ప్యారడైజ్ టైటిల్ తో ఈ చిత్రం రూపొందనుంది. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకుని శ్రీకాంత్ నాని కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ సినిమా పూర్తయిన తర్వాత యంగ్ డైరెక్టర్ సుజిత్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తాడు. ఇది వచ్చే ఏడాది ఉండే అవకాశం ఉంది. అయితే నాని కొత్త సినిమాల కమిట్ మెంట్ జోరు ఏమాత్రం తగ్గలేదు. తాజాగా కోలీవుడ్ డైరెక్టర్ తో ఓ సినిమాకి లాక్ అయినట్లు తెలుస్తోంది. శివకార్తికేయన్తో డాన్ చిత్రాన్ని తెరకెక్కించిన సిబి చక్రవర్తితో నాని ఓ సినిమాకి ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. వాస్తవానికి ఇద్దరి మధ్య కొన్ని నెలలుగా చర్చలు జరుగుతున్నాయి. అయితే ఇప్పుడా చర్చలు ఓ కొలిక్కి రావడంతో ప్రాజెక్ట్ లాక్ అయినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని నిర్మించడానికి మైత్రీ మూవీ మేకర్స్ ముందుకొస్తుందని తెలుస్తోంది. ఇది భారీ బడ్జెట్ చిత్రమంటున్నారు. తెలుగుతో పాటు తమిళ్ లోనూ తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారుట. దీనికి సంబంధించి నిర్మాణ సంస్థ నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుందంటున్నారు. దీంతో వచ్చే రెండేళ్ల పాటు కూడా నాని బిజీగానే ఉంటాడని తెలుస్తోంది. వీళ్లు కాకుండా నానికి మరికొంత మంది యువ దర్శకులు కూడా స్టోరీలు వినిపించి క్యూలో ఉన్నారు.

నివాస్ న్యూస్ సినిమా

# స్టార్ కిడ్ ఇలా బుక్కైందేంటి?



అతిలోక సుందరి శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్ తొలి చిత్రం థియేటర్లో ఎప్పుడు రిలీజ్ అవుతుందా? అని ఆసక్తికరంగా ఎదురు చూస్తోంది. అతిలోక సుందరి శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్ తొలి చిత్రం థియేటర్లో ఎప్పుడు రిలీజ్ అవుతుందా? అని ఆసక్తికరంగా ఎదురు చూస్తోంది. నటిగా ప్రవేశించిన అమ్మడు అటుపై పూర్తి స్థాయి హీరోయిన్ గా సినిమా చేయడానికి చాలా సమయం తీసుకుంది. చివరిగా ఇబ్రహీం అలీఖాన్ కి జోడీగా చిత్రంలో హీరోయిన్ గా ఎంపికైంది. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఈ చిత్రాన్ని శౌనా గౌతమ్ తెరకెక్కిస్తున్నారు. జాన్వీ కపూర్ ని హీరోయిన్ గా పరిచయం చేసిన కరణ్ జోహార్ ఈ చిత్రాన్ని కూడా నిర్మిస్తున్నారు. అలా అక్కా–చెల్లెళ్ల జీవితంలో కరణ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. అయితే ఈసినిమా థియేటర్లో రిలీజ్ అవుతుందని ఖుషీ కపూర్ ఎంతో ఆసక్తికరంగా ఎదురు చూస్తుంది. తొలిసారి తనని తాను బిగ్ స్క్రీన్ చూసుకోవాలని ఎంతో ఆశ పడుతుంది. అయితే ఆ ఆశ నిరాశగానే మారింది. ఈ చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ కాకుండా నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ చేస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. మార్చి 1న ఓటీటీలో రిలీజ్ చేస్తున్నట్లు వెల్లడించారు. దీంతో ఖుషీ కపూర్ ఆశ అడియాశ అయింది. ఖుషీ కపూర్ నటించిన ఓటీటీలోనే రిలీజ్ అయింది. ఆ సిరీస్ నే థియేటర్లో రిలీజ్ చేస్తే బాగుండేదని అప్పట్లో ఖుషీ అభిప్రాయ పడింది. కానీ మేకర్స్ నిర్ణయాన్ని కాదనే హక్కు తమకు లేదని సైలైట్ అయింది.